


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు





సంపుటి : 12 సంచిక : 345 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : విశాఖపట్నం | శనివారం 15 ఆగస్టు 2026 | వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :345 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : VISAKHAPATNAM | SAT 15 AUGUST 2026 | PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur





80 వ స్వాంతంత్ర్య దినోవ్సవం సందర్భంగా 2026 ఆగస్టు 14న జాతినుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కీలక ప్రసంగం చేశారు. ఉగ్రవాదానికి ఆశ్రయం కల్పిస్తున్న దేశంతో సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేసుకోవడం నిర్ణయాకత్మక చర్య అని ఈ సందర్భంగా అన్నారు. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తున్నవారికి ఈ సందర్భంగా హెచ్చరికలు జారీ చేశారు. అదే విధంగా ఉగ్రవాదులు ఎక్కడ దాక్కున్నా పర్యవసానాలు ఎదుర్కోవాల్సిందేనని.. ఆపరేషన్ సింధూర్ ద్వారా సాయుధ బలగాలు చూపిన శౌర్యాన్ని గుర్తు చేశారు.నక్సలైట్ల నిర్మూలన దేశం సాధించిన గొప్ప విజయమని ఈ సందర్భంగా చెప్పారు. బస్తర్ ప్రాంతంలో నక్సలిజం తగ్గి.. సాంస్కృతికంగా చాలా మార్పులువస్తున్నట్లు చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా అనిశ్చితి ఉన్నప్పటికీ భారత ఎకానమీ వృద్ధిలోనే ఉందని ఈ సందర్భంగా ముర్ము చెప్పారు. గత పదేళ్లలో దేశంలో 25 కోట్ల ప్రజలను పేదరికం నుంచి బయటవేసినట్లు చెప్పారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఎవరూ న్యాయానికి దూరం కాకూడదని అన్నారు. పేదలకు కూడా న్యాయం అందాలని ఆకాంక్షించారు. జుడీషియల్ వ్యవస్థలో ఉన్న ప్రతి ఒక్కరు ఈ విషయాన్ని ఆలోచించాలని సూచించారు.

## డేటా సెంటర్లకు నీటి సరఫరాపై అది దుష్ప్రచారం మాత్రమే...



- పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని చంద్రబాబు ఆదేశం
- లోటు వర్షపాతం దృష్ట్యా నీటిని పొదుపుగా వాడాలని అధికారులకు స్పష్టం
- పోలవరం, వెలిగొండ సహా 36 ప్రాధాన్యతా ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయాలని సూచన
- అన్నమయ్య ప్రాజెక్టు ఆయకట్టుకు నీరిచ్చే అంశంపై అధ్యయనం చేయాలని ఆదేశం

-మిగతా2లో

## 22 కి.మీ. రోడ్డుకు రూ. 1,519 కోట్ల ఖర్చు చూపిస్తున్నారు

- అమరావతి పేరుతో భారీగా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్న అంబటి
- తాత్కాలిక భవనాలు, స్టీల్ బ్రిడ్జిల పేరుతో వేల కోట్లు తగలేస్తున్నారని ఆరోపణ
- కమీషన్ల కోసం అంచనాల బడ్జెట్ పెంచుకుంటూ పోతున్నారని విమర్శ



అమరావతి రాజధాని నిర్మాణాలు, మౌలిక వసతుల కల్పన పేరుతో కూటమి ప్రభుత్వం భారీగా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తోందని వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. గుంటూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన, అమరావతి అనేది అద్భుత నగరం ఎంతమాత్రం కాదని అన్నారు. అది కేవలం అవినీతి, దోపిడీకి నిలయంగా మారిందని విమర్శించారు. రాజధాని నిర్మాణాలు ఎప్పటికీ పూర్తి కావని... తాత్కాలిక భవనాలు, స్టీల్ బ్రిడ్జిల పేరుతో అప్పులు చేసి మరీ వేల కోట్ల రూపాయలు తగలేస్తున్నారని అంబటి ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా రహదారుల నిర్మాణంపై తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తూ, 22 కిలోమీటర్ల రోడ్డుకు రూ. 1,519 కోట్ల ఖర్చు చూపిస్తున్నారని విమర్శించారు. ప్రపంచంలో ఎక్కడా లేని

-మిగతా2లో



## 58 ఆధునిక అగ్నిమాపక వాహనాలను ప్రారంభించిన సీఎం చంద్రబాబు..

### రూ.40 కోట్ల విలువైన 58 అధునాతన ఫైర్ వాహనాలకు జెండా ఊపిన సీఎం చంద్రబాబు

- వీటిలో ఫైర్ ఫైటింగ్ వాహనాలు, వాటర్ బౌజర్లు, క్విక్ రెస్పాన్స్ వెహికల్స్ ఉన్నాయి
- మూడు దశల ఆధునీకరణ ప్రణాళికలో భాగంగా రెండో విడతలో ఈ వాహనాల కొనుగోలు
- ప్రమాదాలకు వేగంగా స్పందించి ఆస్తి, ప్రాణనష్టాన్ని తగ్గించడమే ప్రధాన లక్ష్యం

ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక శాఖను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. రాజధాని అమరావతిలోని సీడ్ యాక్సెస్ రోడ్డులో శుక్రవారం నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు రూ.40 కోట్ల విలువైన 58 అధునాతన అగ్నిమాపక వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. రాష్ట్రంలో అగ్నిప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు మరింత వేగంగా, సమర్థవంతంగా స్పందించడమే లక్ష్యంగా ఈ ఆధునికీకరణ చేపట్టారు.



కొత్తగా సమకూర్చిన ఈ వాహనాల్లో గ్రామీణ, అటవీ ప్రాంతాల్లో సేవలు అందించేందుకు 25 అధునాతన ఫైర్ ఫైటింగ్ వాహనాలు, భారీ ప్రమాదాల సమయంలో నిరంతరాయంగా నీటిని సరఫరా చేసేందుకు 14,000 లీటర్ల సామర్థ్యం గల 20 వాటర్ బౌజర్లు ఉన్నాయి. వీటితో పాటు ఇరుకైన, రద్దీ ప్రదేశాల్లోకి వేగంగా చేరుకునేందుకు 13 క్విక్ రెస్పాన్స్ మల్టీపర్పస్ వాహనాలను కూడా అందుబాటులోకి తెచ్చారు.

-మిగతా2లో



## హద్దులు దాటొద్దు, భాష జాగ్రత్త!

### జనసైనికులకు మరోసారి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం

- సోషల్ మీడియా వాడకంపై జనసేన శ్రేణులకు పవన్ కల్యాణ్ మార్గదర్శకాలు
- వ్యక్తిగత దూషణలు, అసభ్య పదజాలం వాడొద్దని స్పష్టం
- కూటమి ప్రభుత్వ స్ఫూర్తికి అనుగుణంగా వ్యవహరించాలని సూచన
- పార్టీ క్రమశిక్షణ, అంతర్గత విషయాలపై 9 కీలక మార్గదర్శకాలు జారీ

సోషల్ మీడియా వేదికగా తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు అనుసరించాల్సిన వైఖరిపై జనసేన పార్టీ అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మరోసారి కీలక మార్గదర్శకాలు జారీ చేశారు.

-మిగతా2లో


## స్కూల్ ఫీజుల నియంత్రణకు చట్టం తేవాలి

### రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి



- ప్రైవేట్ స్కూళ్ల ఫీజులపై ఆకునూరి మురళి ఆందోళన
- భారీ ఫీజులతో సామాన్య కుటుంబాలపై ఆర్థిక భారం
- ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలని సూచన
- ఫీజుల నియంత్రణ కోసం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడి
- తల్లిదండ్రులు, విద్యావేత్తలు హాజరుకావాలని పిలుపు

-మిగతా2లో



సూర్యుడి అతిపెద్ద రహస్యంపై కీలక ఆధారాలు!

## ఆదిత్య-ఎల్1 అద్భుత పరిశోధన..

- సూర్యుడి కరోనా వేడి రహస్యంపై కీలక ఆధారాలు సేకరించిన ఆదిత్య ఎల్1
- భారత్ తొలి సోలార్ మిషన్ పరిశోధనలో వెల్లడైన కొత్త విషయాలు
- ఉపరితలం కన్నా వాతావరణం కొన్ని మిలియన్ డిగ్రీలు వేడిగా ఉండటానికి కారణాలపై అధ్యయనం
- సౌర తుఫాన్ల తర్వాత శక్తి ఎలా భర్తీ అవుతుందో వివరించిన భారత శాస్త్రవేత్తలు
- ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ పరిశోధకుల అధ్యయనంలో వెల్లడి

-మిగతా2లో

## నిబంధనల ప్రకారమే శ్రీశైలం నీటి వినియోగం

- ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య 66:34 నిష్పత్తిలోనే నీటి పంపకాలు జరగాలన్న నిమ్మల
- ఏపీ అభ్యంతరాలను ఇప్పటికే జీఆర్ఎంబీ దృష్టికి తీసుకెళ్లామని వెల్లడి
- నిబంధనల ప్రకారమే రెండు రాష్ట్రాలు వ్యవహరించాలన్న నిమ్మల

-మిగతా2లో



## సెప్టెంబరులో భారత్‌కు ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్!



- బ్రిక్స్ సదస్సుకు హాజరయ్యే అవకాశాలు
- ఇటీవలే భారత్‌కు వచ్చిన ఇరాన్ విదేశాంగ మంత్రి
- పశ్చిమాసియా భద్రతలో భారత్ మరింత కీలక పాత్ర పోషించగలదని వ్యాఖ్య
- ఈ నేపథ్యంలో పెజెష్కియాన్ భారత పర్యటనకు ప్రాధాన్యం

-మిగతా2లో

## నీరే మాకు ఆధారం.. భారత్ ఏకపక్ష నిర్ణయాలను అడ్డుకుంటాం

- సింధు నదీ జలాల వివాదంపై షెహబాజ్ షరీఫ్ ఘాటు వ్యాఖ్యలు
- పాకిస్థాన్‌కు వచ్చే నీటి ప్రవాహాన్ని అడ్డుకుంటే తమ దేశం సహించదని వ్యాఖ్య
- తమ నీటి హక్కుల కోసం అన్ని వేదికలపై పోరాడుతామని హెచ్చరిక

-మిగతా2లో



## ఎడిటర్ వ్యూ

# అసెంబ్లీ సమావేశాల్లో కూటమి కౌంటర్ ఎటాక్

ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ , వైసీపీల మధ్య నిత్యం హోరాహోరీ పోరు జరుగుతుంటుంది. ఇక ఈ నెల 17వ తేదీ నుంచి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో మండలిలో వైసీపీ అధికార పార్టీని ఇరుకున పెట్టే ప్రయత్నం చేసేందుకు సిద్ధమవుతుండగా, అధికార పార్టీ అందుకు కౌంటర్ స్కెచ్ వేసింది. ప్రత్యర్థుల నోళ్లు తెరవకుండా చేయాలని టీడీపీ సిద్ధమవుతుంది. ఇందుకు అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులకు దిశానిర్దేశం చేశారు. వారు ఒకటంటే.. వీరు పది మాటలతో విరుచుకుపడాలని భావిస్తున్నారు. అందుకే అసెంబ్లీ సమావేశాల్లో వైసీపీపై ఎదురు దాడి చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు కనిపిస్తుంది.

**మెగా డీఎస్సీపై నిరసనలు...**

గత కొన్నిరోజులుగా అధికార పార్టీపై వైసీపీ ఆందోళనలను, నిరసనలను రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టింది. మెగా డీఎస్సీలో అవకతవకలు జరిగాయని, అర్హులైన వారికి ఉద్యోగాలు ఇవ్వకుండా అనర్హులకు, తమకు అనుకూలురైన వారికి ఉద్యోగాలు కట్టబెట్టారని, స్పోర్ట్స్ కోటాలో వారిని తెచ్చి అర్హులైన నిరుద్యోగులను అన్యాయం చేశాని ఆరపిస్తుంది. జీవోను తెచ్చి మళ్లీ ఉద్యోగాల భర్తీ తర్వాత ఆ జీవోను తొలగించిందని వైసీపీ ప్రధాన ఆరోపణ. మెగా డీఎస్సీ అవకతవకలపై నిరసనలు, ఆందోళనలతో పాటు ర్యాలీలను కూడా నిర్వహించింది. మెగా డీఎస్సీలో జరిగిన అవకతవకలపై సీబీఐ విచారణ జరపాలని, అలాగే మంత్రి నారా లోకేశ్ రాజీనామా చేయాలన్న డిమాండ్ తో ఈ ఆందోళనలను చేస్తూ ప్రభుత్వాన్ని, టీడీపీని వైసీపీ ఇరుకున పెట్టే ప్రయత్నం చేసింది. మండలిలోనూ మెగా డీఎస్సీపై చర్చ జరగాలని పట్టుబట్టనుంది.

**ఏపీపీఎస్సీ గ్రూప్-1 పరీక్షల్లో ...**

అయితే అధికార టీడీపీ వైసీపీకి కౌంటర్ అటాక్ చేయడానికి సిద్ధమయింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏపీపీఎస్సీ గ్రూప్-1 పరీక్షల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ ఎదురుదాడికి టీడీపీ సిద్ధమవుతుంది. ఈ మేరకు చంద్రబాబు మంత్రులకు హితబోధ చేశారు. ఏపీపీఎస్సీ గ్రూప్-1 పరీక్షల్లో జవాబుపత్రాల మూల్యాంకనంలో అవకతవకలు జరిగాయంటూ ఇప్పటికే కూటమి ప్రభుత్వం స్పెషల్ ఇన్విస్టిగేషన్ టీం ను ఏర్పాటు చేసింది. ఈ కేసులో కొందరిని అరెస్ట్ చేసి విచారణ చేసింది. తమవారికి ఉద్యోగాలు ఇప్పించుకునేందుకు అర్హులను బలిచేశారని టీడీపీ ఆరోపణలకు దిగనుంది. రేపు జరగనున్న అసెంబ్లీ సమావేశాల్లో వైసీపీ హయాంలోని ఏపీపీఎస్సీ గ్రూప్-1 పరీక్షల్లో జరిగిన అవకతవకలపై వ్యవహారంపై చర్చించేందుకు సిద్ధమవుతుంది. సిట్ నివేదికపై కోర్టు నిర్ణయం తర్వాత చూద్దామని, ముందుగా అవకతవకలపై చర్చ జరపాలని మాత్రం టీడీపీ స్కెచ్ వేసింది. దీంతో మండలి, శాసనసభల సమావేశాలు హాట్ హాట్ గా సాగనున్నాయి.

# ఆదిత్య-ఎల్1 అద్భుత పరిశోధన..

భారత అంతరిక్ష పరిశోధనలో ప్రతిష్ఠాత్మకమైన ఆదిత్య-ఎల్1 సౌర యాత్ర అద్భుతమైన ఫలితాలను అందిస్తోంది. సూర్యుడికి సంబంధించి దశాబ్దాలుగా అంతుచిక్కని ఓ అతిపెద్ద రహస్యాన్ని ఛేదించే దిశగా కీలక సమాచారాన్ని భారత శాస్త్రవేత్తలు కనుగొన్నారు. సూర్యుడి ఉపరితలం కన్నా దాని బాహ్య వాతావరణం (కరోనా) మిలియన్ల డిగ్రీల మేర అత్యంత వేడిగా ఎందుకు ఉంటుందనే మిస్టరీపై ఈ పరిశోధన కొత్త విషయాలను తెరపైకి తెచ్చింది. భారత్ మొట్టమొదటిసారిగా సూర్యుడిని అధ్యయనం చేసేందుకు ప్రయోగించిన ఆదిత్య-ఎల్1 నుంచి అందిన డేటాను విశ్లేషించిన శాస్త్రవేత్తలు ఈ వివరాలను వెల్లడించారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ (ఐఐఏ)కు చెందిన ప్రొఫెసర్ ఆర్. రమేశ్ నేతృత్వంలోని బృందం చేసిన ఈ అధ్యయన వివరాలు ప్రఖ్యాత 'ఆస్ట్రోఫిజికల్ జర్నల్ లెటర్స్'లో ప్రచురితమయ్యాయి. శాస్త్రవేత్తలను ఎన్నో ఏళ్లుగా వేధిస్తున్న ప్రశ్న.. సూర్యుడి ఉష్ణోగ్రత తీరు. సూర్యుడి కేంద్రంలో దాదాపు 1.5 కోట్ల డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత ఉంటుంది. కానీ, మన కంటికి కనిపించే ఉపరితలం (ఫొటోస్పియర్) వద్ద కేవలం 5,500 డిగ్రీలు మాత్రమే ఉంటుంది. ఆశ్చర్యకరంగా, ఉపరితలానికి ఎంతో దూరంలో ఉండే బాహ్య వాతావరణమైన కరోనాలో ఉష్ణోగ్రత సుమారు 20 లక్షల డిగ్రీల సెల్సియస్ ఉంటుంది. కొన్నిసార్లు ఇది ఏకంగా 4 కోట్ల డిగ్రీలకు కూడా చేరుకుంటుంది. వేడి పుట్టే కేంద్రం నుంచి దూరంగా వెళ్లేకొద్దీ ఉష్ణోగ్రత తగ్గాల్సింది పోయి, ఇలా విపరీతంగా పెరగడం భౌతిక శాస్త్ర నిబంధనలకు విరుద్ధంగా అనిపించడంతో ఇది సౌర శాస్త్రంలో ఓ పెద్ద మిస్టరీగా మిగిలిపోయింది. సూర్యుడి నుంచి వెలువడే సౌర జ్వాలలు (సోలార్ ఫ్లేర్స్), కరోనల్ మాస్ ఎజెక్షన్స్ (సీఎంఈ) వంటి తీవ్రమైన సౌర తుపానులకు కరోనానే పుట్టినిల్లు. ఈ ప్రక్రియలో సూర్యుడు భారీ పరిమాణంలో శక్తిని, ఆవేశపూరిత కణాలను అంతరిక్షంలోకి విడుదల చేస్తాడు. దీనివల్ల భూమిపై అరోరాల వంటి అందమైన దృశ్యాలు ఏర్పడినప్పటికీ.. పవర్ గ్రిడ్లు, కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లు, నావిగేషన్ వ్యవస్థలు, శాటిలైట్లపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉంది. ప్రొఫెసర్ రమేశ్ ప్రకారం, సూర్యుడు సాధారణంగా తక్కువ చురుకుగా ఉన్నప్పుడు రోజుకు రెండు నుంచి మూడు సీఎంఈలను విడుదల చేస్తాడు. అదే 11 ఏళ్ల సౌర చక్రంలో గరిష్ఠ స్థాయిలో ఉన్నప్పుడు రోజుకు పదికి పైగా తుపానులను సృష్టిస్తాడు. ఈ క్రమంలో నిరంతరం శక్తిని కోల్పోతున్నప్పటికీ, కరోనా తన అత్యధిక ఉష్ణోగ్రతను ఎలా నిలబెట్టుకోగలుగుతుందనేది శాస్త్రవేత్తలకు అంతుబట్టలేదు. ఒకవేళ ఆ కోల్పోయిన శక్తి తిరిగి భర్తీ కాకపోతే, సూర్యుడు క్రమంగా చల్లబడిపోయి, సౌర వ్యవస్థ మొత్తం ప్రభావితమయ్యేది. ఆదిత్య-ఎల్1 అందించిన డేటా, ఈ శక్తిని కరోనా ఎలా తిరిగి పొందుతుందో వివరిస్తోంది. సౌర తుపానుల ద్వారా శక్తిని కోల్పోయినప్పటికీ, కొన్ని ప్రత్యేక ప్రక్రియల ద్వారా కరోనా తన ఉష్ణోగ్రతను పునరుద్ధరించుకుంటుందని భారత శాస్త్రవేత్తలు తమ అధ్యయనంలో తేల్చారు. ఈ ఆవిష్కరణ సౌర భౌతిక శాస్త్రంలో ఒక మైలురాయిగా నిలవడమే కాకుండా, భూమిపై సాంకేతిక వ్యవస్థలను ప్రభావితం చేసే సౌర తుపానులను మరింత కచ్చితంగా అంచనా వేయడానికి దోహదపడుతుంది.

## 22 కి.మీ. రోడ్డుకు రూ. 1,519 కోట్ల ఖర్చు చూపిస్తున్నారు

- మొదటి పేజి తరువాయి

విధంగా కిలోమీటర్ రోడ్డుకు రూ. 180 కోట్లు ఖర్చు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రాజధాని కోసం భూములిచ్చిన రైతులకు సరైన న్యాయం జరగలేదని, కమీషన్ల కోసమే అంచనాల బడ్జెట్‌ను పెంచుకుంటూ పోతున్నారని మండిపడ్డారు.

# డేటా సెంటర్లకు నీటి సరఫరాపై అది దుష్ప్రచారం మాత్రమే...

రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్న డేటా సెంటర్లకు భారీగా నీటిని కేటాయిస్తున్నారంటూ జరుగుతున్న ప్రచారాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా ఖండించారు. అది కేవలం దుష్ప్రచారమేనని, డేటా సెంటర్ల పూర్తిస్థాయి అవసరాలకు కేవలం 3.5 టీఎంసీల నీరు మాత్రమే సరిపోతుందని స్పష్టం చేశారు. ఈ వాస్తవాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి అపోహలను తొలగించాలని ఆయన అధికారులను ఆదేశించారు.
రాష్ట్రంలో నెలకొన్న లోటు వర్షపాతం పరిస్థితుల దృష్ట్యా, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి అవసరాలకే ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. నేడు సచివాలయంలో జలవనరుల శాఖ పనితీరుపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. వాటర్ మూవ్‌మెంట్ ప్లాన్‌కు అనుగుణంగానే నీటి నిర్వహణ చేపట్టాలని, రిజర్వాయర్లు, చెరువుల్లోని నీటి నిల్వలతో పాటు భూగర్భ జలాలను అత్యంత సమర్థంగా వినియోగించుకునేలా కార్యాచరణ రూపొందించాలని సీఎం సూచించారు. ఈ సందర్భంగా పోలవరం, వెలిగొండ ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించారు. పోలవరం ప్రాజెక్టులో ఇప్పటివరకు 89.9 శాతం సివిల్ పనులు పూర్తయ్యాయని అధికారులు సీఎంకు వివరించారు. ఇటీవల గోదావరికి 14 లక్షల క్యూసెక్కుల వరద వచ్చినా పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా కొనసాగించామని తెలిపారు.
దీనిపై స్పందించిన సీఎం, ప్రాజెక్టు సమీపంలోని గండి పోశమ్మ ఆలయాన్ని పరిరక్షిస్తూ స్థానికుల మనోభావాలను గౌరవించాలని ఆదేశించారు. వచ్చే ఏడాది మార్చి నాటికి విశాఖపట్నం వరకు ఎడమ కాలువ పనులను పూర్తి చేయాలని గడువు విధించారు. పోలవరం కుడి, ఎడమ కాలువలకు మంచి పేర్లను సూచించాలని కోరారు. ప్రాజెక్టు పరిసర ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేసే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. ప్రస్తుత సీజన్‌లో ఆరుతడి పంటలు సాగు చేయవద్దని రైతులకు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. భూగర్భ జలాలు పెంచేందుకు 'జలధార-జలహారతి' కార్యక్రమాలను కొనసాగించాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రాధాన్యతగా గుర్తించిన 36 ప్రాజెక్టులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేందుకు నెలవారీ లక్ష్యాలను నిర్దేశించుకోవాలని ఆదేశించారు. వెలిగొండ ప్రాజెక్టు పనులను వేగవంతం చేయడంతో పాటు, నిర్వాసితుల సమస్యలను మానవతా దృక్పథంతో పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా, అన్నమయ్య ప్రాజెక్టు దిగువన ఉన్న ఆయకట్టుకు నీరందించే అంశంపై అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఈఎన్సీ (ఇంజినీర్ ఇన్ చీఫ్), వివిధ ప్రాజెక్టుల సీఈలు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సెప్టెంబరులో భారత్‌కు ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్!

ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ సెప్టెంబరులో భారత్‌కు రానున్నట్లు సమాచారం. ఢిల్లీలో జరగనున్న బ్రిక్స్ సదస్సులో ఆయన పాల్గొననున్నట్లు ఏఎన్ఐ వార్తాసంస్థ వెల్లడించింది. 2026లో బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన భారత్.. 18వ శిఖరాగ్ర సమావేశానికి ఆతిథ్యం ఇవ్వనుంది. భారత్ అధ్యక్షతన జరిగే ఈ సదస్సు 'బిల్డింగ్ ఫర్ రెసిలియన్స్, ఇన్నోవేషన్, కోఆపరేషన్ అండ్ సస్టెయినబిలిటీ' అనే అజెండాతో సాగనుంది. 2026 ఆరంభంలో బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలను బ్రెజిల్ నుంచి భారత్ స్వీకరించింది.
పెజెష్కియాన్ పర్యటనకు మరో ప్రాధాన్యం ఉంది. 2024 అక్టోబరులో రష్యాలోని కజాన్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సు సందర్భంగా ఆయన ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ద్వైపాక్షిక సంబంధాలతో పాటు ప్రాంతీయ పరిణామాలపై ఇరువురు నేతలు చర్చించారు.
ఇరాన్ 2024లో బ్రిక్స్‌లో పూర్తిస్థాయి సభ్యత్వం పొందింది. అదే సమయంలో ఈజిప్ట్, ఇథియోపియా, యూఏఈ కూడా కూటమిలో చేరాయి. 2025లో ఇండోనేషియా సభ్యత్వం పొందడంతో బ్రిక్స్ పూర్తిస్థాయి సభ్యుల సంఖ్య 11కి చేరింది. ఇటీవలే ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ భారత్‌కు వచ్చారు. బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సమావేశంలో పాల్గొన్న ఆయన.. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించడంలో భారత్ మరింత కీలక పాత్ర పోషించగలదని చెప్పారు. అవసరమైతే భారత్ చేపట్టే నిర్మాణాత్మక ప్రయత్నాలను స్వాగతిస్తామని స్పష్టం చేశారు.
హర్మూజ్ జలసంధిలో వాణిజ్య భద్రతకు ఇరాన్ కట్టుబడి ఉంటుందని అరాఘ్చీ తెలిపారు. సైనిక పరిష్కారం కంటే చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవడమే మార్గమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పెజెష్కియాన్ భారత్ పర్యటనకు మరింత ప్రాధాన్యం ఏర్పడింది.

# నిబంధనల ప్రకారమే శ్రీశైలం నీటి వినియోగం

రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న జల వివాదాలపై ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. నిబంధనలకు లోబడే ఆంధ్రప్రదేశ్ శ్రీశైలం నీటిని వినియోగించుకుంటోందని ఆయన స్పష్టం చేశారు.
రెండు రాష్ట్రాల మధ్య నీటి పంపకాల సమస్యలను పరిష్కరించుకోవడానికి గోదావరి నదీ యాజమాన్య బోర్డు (+=వీదీ), కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (ఖ=వీదీ) సమావేశాలు ఎంతో కీలకమని మంత్రి పేర్కొన్నారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య 66:34 నిష్పత్తిలోనే నీటి పంపకాలు జరగాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ వైపు నుంచి ఉన్న అభ్యంతరాలను
ఇప్పటికే జీఆర్ఎమ్‌బీ దృష్టికి తీసుకెళ్లామని వివరించారు. జీఆర్ఎంబీ నిబంధనల ప్రకారమే రెండు రాష్ట్రాలు పరస్పరం వ్యవహరించాలని సూచించారు. ఇదే క్రమంలో గోదావరి - కావేరి నదుల అనుసంధానం ప్రాజెక్టుపై కూడా ఆయన మాట్లాడారు. ఈ అనుసంధానానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించాలని అన్నారు.

# హద్దులు దాటొద్దు, భాష జాగ్రత్త!

-మొదటిపేజీ తరువాయి

పార్టీ నేతలు, జనసైనికులు, వీర మహిళలు పోస్టులు పెట్టేటప్పుడు, వివిధ అంశాలపై స్పందించేటప్పుడు భాష విషయంలో సంయమనం పాటించాలని, పరిధి దాటవద్దని ఆయన స్పష్టంగా దిశానిర్దేశం చేశారు. అనవసర విషయాలపై ఇష్టానుసారం మాట్లాడటం, అసభ్య పదజాలం ఉపయోగించడం సరికాదని స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది.
ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో, ముఖ్యంగా కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న తరుణంలో పార్టీ ప్రతిష్ఠకు భంగం కలగకుండా వ్యవహరించాలని పవన్ కల్యాణ్ సూచించారు. ప్రసార మాధ్యమాలు, సోషల్ మీడియాలో మాట్లాడే సమయంలో పార్టీ నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు.

**జనసేన శ్రేణులు పాటించాల్సిన 9 మార్గదర్శకాలు:**

1. వ్యక్తిగత విషయాలు, వ్యక్తిగత దూషణల జోలికి వెళ్లవద్దు.
2. పార్టీల సిద్ధాంతాలు, మార్గదర్శకాలకు అనుగుణంగా స్పందించాలి.
3. ఏదైనా విషయం మీద మాట్లాడే సమయంలో ఆవేశాలకు లోను కావద్దు. అసభ్య పదజాలాన్ని వాడవద్దు.
4. మహిళలను గౌరవించి మాట్లాడాలి.
5. పార్టీ అంతర్గత అంశాల పట్ల సోషల్ మీడియా వేదికగా ఇష్టానుసారం మాట్లాడరాదు. పార్టీ భావజాలాన్ని కించపరిచేలా మాట్లాడే వారిని పార్టీ ఉపేక్షించదు.
6. పార్టీ క్రమశిక్షణకి విఘాతం కలిగించేలా, జనసైనికుల్ని రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేసే వారి పట్ల జాగ్రత్తగా ఉండండి. వారి ప్రభావానికి లోను కావొద్దు.
7. కూటమి ప్రభుత్వ స్ఫూర్తిని నిలబెట్టేలా మాట్లాడాలి.
8. రాజకీయ శత్రువుల సోషల్ మీడియా ప్రచార వలలో పడొద్దు. పార్టీలో అంతర్గత విభేదాలు సృష్టించే కుట్రలను తిప్పికొట్టాలి.
9. పార్టీ అభ్యున్నతి, పార్టీ కోసం కష్టించి పనిచేసే జన సైనికులు, వీర మహిళల సంక్షేమం ఎల్లప్పుడూ అధ్యక్షుల వారి దృష్టిలో ఉంటుంది. సోషల్ మీడియాలో రకరకాల విష ప్రచారాలను తిప్పి కొట్టండి.

రాజకీయ ప్రత్యర్థులు సోషల్ మీడియా ద్వారా పార్టీలో అంతర్గత విభేదాలు సృష్టించేందుకు చేసే ప్రయత్నాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వారి కుట్రలను తిప్పికొట్టాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. పార్టీ క్రమశిక్షణే అత్యంత కీలకమని, దానికి విఘాతం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఈ ప్రకటన ద్వారా పార్టీ అధిష్ఠానం గట్టి హెచ్చరికలు పంపింది. ఇటీవల ఒంగోలులో టీడీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, జనసేన నేత బాలినేని శ్రీనివాసరెడ్డిల మధ్య తీవ్ర స్థాయిలో మాటల యుద్ధం నడిచిన నేపథ్యంలో, పవన్ కల్యాణ్ తాజా మార్గదర్శకాలు జారీ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## స్కూల్ ఫీజుల నియంత్రణకు చట్టం తేవాలి

ప్రైవేట్ పాఠశాలల ఫీజుల పెంపుపై విశ్రాంత ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు ఇష్టారాజ్యంగా ఫీజులు పెంచుతున్నాయని ఆరోపించారు. సామాన్య, మధ్యతరగతి కుటుంబాలపై ఈ భారం పడుతోందని పేర్కొన్నారు. ఫీజుల నియంత్రణకు ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియా వేదికగా విడుదల చేసిన వీడియోలో ఆయన ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రశ్నలు లేవనెత్తారు. నాణ్యమైన విద్య అందక పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపలేని పరిస్థితి ఉందన్నారు. మరోవైపు ప్రైవేట్ స్కూళ్లలో భారీ ఫీజులతో కుటుంబాల నెలవారీ బడ్జెట్ తలకిందులవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లు గడిచినా ప్రజలకు నాణ్యమైన ప్రభుత్వ విద్య అందించలేకపోవడం బాధాకరమన్నారు. ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల నియంత్రణకు సరైన చట్టం లేకపోవడం వల్లే సమస్య మరింత తీవ్రమవుతోందని విమర్శించారు. ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణ చట్టం కోసం తెలంగాణ పీపుల్స్ ఫ్రంట్ ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు ఆకునూరి మురళి తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యావేత్తలు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## నీరే మాకు ఆధారం.. భారత్ ఏకపక్ష నిర్ణయాలను అడ్డుకుంటాం

సింధు నదీ జలాల ఒప్పందం వివాదంపై భారత్‌ను ఉద్దేశించి పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మరోసారి ఘాటు వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్‌కు నీరే ప్రధానమైన జీవనాధారమని, నదీ జలాల విషయంలో తమ దేశానికి వర్తించే హక్కులపై రాజీ పడే ప్రసక్తి లేదని ఆయన తేల్చి చెప్పారు. ఇస్లామాబాద్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో షెహబాజ్ షరీఫ్ మాట్లాడుతూ... సింధు నదీ జలాల ఒప్పందంలో మార్పులు చేయడం కానీ, పాకిస్థాన్‌కు వచ్చే నీటి ప్రవాహాన్ని అడ్డుకోవడం లేదా డైవర్ట్ చేయడం కానీ చేస్తే దాన్ని తమ దేశం ఏమాత్రం సహించదని స్పష్టం చేశారు. తమకు 'నీరే రెడ్ లైన్' అని, ఈ విషయంలో భారత్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు.
పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం భారతదేశం సింధు నదీ జలాల ఒప్పందాన్ని సవరించాలని లేదా పునఃసమీక్షించాలని కోరుతూ పాకిస్థాన్‌కు నోటీసులు పంపిన నేపథ్యంలో ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి. 60 ఏళ్ల నాటి ఈ ఒప్పందంలో మార్పులు తెచ్చేందుకు భారత్ చేస్తున్న ప్రయత్నాలను పాకిస్థాన్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. తమ నీటి హక్కులను కాపాడుకోవడానికి దౌత్యపరంగా, చట్టపరంగా అన్ని వేదికలపైనా పోరాడతామని షరీఫ్ పేర్కొన్నారు.ఐ

## 58 ఆధునిక అగ్నిమాపక వాహనాలను ప్రారంభించిన సీఎం చంద్రబాబు..

- మొదటి పేజి తరువాయి

ఈ వాహనాలను 15వ ఆర్థిక సంఘం నిధులతో కొనుగోలు చేశారు.
అగ్నిమాపక శాఖను ఆధునికీకరించేందుకు ప్రభుత్వం మొత్తం మూడు దశల్లో రూ.252.86 కోట్లతో ప్రణాళికను అమలు చేస్తోంది. తొలి దశలో భాగంగా ఇప్పటికే రూ.33 కోట్లతో 65 వాహనాలను అందుబాటులోకి తీసుకురాగా, తాజా ప్రారంభోత్సవం రెండో దశకు చెందింది. మూడో దశలో మరిన్ని వాహనాలతో పాటు అత్యాధునిక పరికరాలను కొనుగోలు చేయనున్నారు. వాహనాలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా 17 కొత్త ఫైర్ స్టేషన్ల నిర్మాణం, 36 పాత స్టేషన్ల ఆధునికీకరణ పనులు కూడా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో హోంమంత్రి వంగలపూడి అనిత, అగ్నిమాపక శాఖ డీజీ వెంకటరమణ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు వాహనాల పనితీరు, ప్రత్యేకతలను ముఖ్యమంత్రికి వివరించారు. ప్రమాదాలకు త్వరితగతిన స్పందించి, ప్రాణ, ఆస్తినష్టాన్ని నివారించడమే లక్ష్యంగా ఈ ఆధునికీకరణ చేపట్టినట్లు వారు తెలిపారు.

## ప్రతి ఇంటిలో జాతీయ జెండాను ఎగరవేయడం ద్వారా జాతీయ సమైక్యతను చాటుదాం.

**చింతపల్లిలో మువ్వన్నెల జెండాను ఆవిష్కరించిన కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు.**

**చింతపల్లి పెన్ పవర్ ఆగస్టు 14.** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన 'ఇంటింటా జాతీయ జెండా' పిలుపులో భాగంగా ప్రతి పౌరుడూ తమ ఇళ్లపై మువ్వన్నెల జెండాను సగర్వంగా ఎగురవేసి దేశభక్తిని చాటాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు కదుళ్ల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఈ ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆయన చింతపల్లి మండల కేంద్రంలోని ఆయన స్వగృహంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'జాతీయ జెండా మన గర్వం – దేశభక్తి మన బాధ్యత' అనే నినాదంతో ప్రతి ఒక్కరిలో జాతీయ స్ఫూర్తిని రగిలించాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు.? స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, ప్రధాని సందేశాన్ని గడపగడపకూ తీసుకెళ్లాలని ఆయన కోరారు. దేశ ప్రజలందరూ ఈ మహత్కార్యంలో స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని, మువ్వన్నెల జెండా సాక్షిగా జాతి ఐక్యతను చాటిచెప్పాలని ఆకాంక్షించారు. జాతీయ భావన ఉట్టిపడేలా ఉత్సాహంగా సాగిన ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో బీజేపీ మండల కార్యవర్గ సభ్యురాలు నాగమణి తదితరులు పాల్గొన్నారు.



పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# స్వాతంత్ర్య సమరయోధుడు మాగ క్రిసేనికు న్యాయం ఎప్పుడు?



- 80 ఏళ్ల స్వాతంత్ర్య భారతంలో మరుగున పడిన స్వాతంత్ర్య పోరాట వీరుడు – మాగ క్రిసేని-లభు
- ఆయన పేరు చరిత్రలో లేదు. కానీ శిలలో ఉంది. శిలాఫలకమే సాక్ష్యం.
- మరచిపోయిన గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు మాగ క్రిసేని-లభుకు న్యాయం చెయ్యాలి.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 14.**

భారత స్వాతంత్ర్య సమరయోధుడు మాగ క్రిసేనికు న్యాయం ఎప్పుడు? స్వాతంత్ర్యం వచ్చి నేటికి 80 ఏళ్లు పూర్తయిన ఆయనకు దక్కని గౌరవం. ప్రభుత్వం తక్షణమే గుర్తించి ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చెయ్యాలి.

80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుడు మాగ క్రిసేని కొరకు ప్రత్యేక కథనం

1920–24 లలో జరిగిన రంపా తిరుగుబాటులో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు నాయకత్వంలో వేలాది గిరిజనులు బ్రిటిషర్లకు తిరుగుబాటు చేశారు. అటవి చట్టాలు, మన్యం కూలీ, దోపిడీని ఎదిరించడానికి మన ఆదివాసీలు ప్రాణాలు ఫణంగా పెట్టారు. ఆ పోరాటంలో అల్లంగిపడ గ్రామానికి చెందిన మాగక్రిసేని కూడా ఒకరు. ఆయన కేవలం ఒక సైనికుడు కాదు.. తన గ్రామం, తన జాతి స్వేచ్ఛ కోసం పోరాడిన సమర యోధుడు.

**చరిత్ర మాట్లాడదు కానీ శిలాఫలకాలుమాట్లాడతాయి**

కాలగర్భంలో ఎన్నో చరిత్రలు కనుమరుగవుతాయి. కానీ ప్రభుత్వం చెక్కించిన ఒక శిలాఫలకం మాత్రం తరతరాలకు చరిత్రకు సాక్ష్యంగా నిలుస్తుంది. అలాంటి విలువైన చారిత్రక ఆధారమే అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచింగిపుట్టు మండలంలోని ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ఉన్న 1972 నాటి శిలాఫలకం. 1972 లో భారత స్వాతంత్ర్య 25వ వజ్రోత్సవాల సందర్భంగా భారత ప్రభుత్వం దేశమంతటా స్వాతంత్ర్య సమర యోధుల పేర్లతో స్మారక స్తంభాలు నెలకొల్పింది. అందులో భాగంగా ముంచింగిపుట్టు పంచాయతీ సమితి కూడా ఏర్పాటు చేసిన ఈ శిలాఫలకంపై ఒక గిరిజన మహనీయుని పేరు స్పష్టంగా చెక్కబడి ఉంది.

**స్వాతంత్ర్య సమరయోధులు -- ముంచింగుపేట పంచాయతీ సమితి -- మాగ క్రిసేని-లభు**

ఈ ఒక్క వాక్యమే ఒక గొప్ప చరిత్రను మన ముందు ఉంచుతుంది. అల్లంగిపడ గ్రామానికి చెందిన గిరిజన తెగకు చెందిన మాగ క్రిసేని-లభు పేరు ప్రభుత్వ శిలాఫలకంలో నమోదు కావడం యాదృచ్ఛికం కాదు. ఇది ఆ కాలంలో ఆయనకు స్వాతంత్ర్య సమరయోధుడిగా గుర్తింపు లభించిన విషయాన్ని సూచించే ముఖ్యమైన చారిత్రక ఆధారం. దురదృష్టవశాత్తూ, కాలక్రమేణా ఆయన పేరు ప్రజల జ్ఞాపకాల నుంచి మసకబారిపోయింది. నేడు మల్లు దొర, గంటం దొర, మగ్రి కామయ్య వంటి వీరుల పేర్లు వినిపిస్తున్నప్పటికీ, మాగ క్రిసేని–లభు వంటి గిరిజన (పివీటిజి) యోధుల సేవలు తగిన స్థాయిలో వెలుగులోకి రాలేదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం, గిరిజన సంక్షేమ శాఖ, చరిత్ర పరిశోధకులు ఈ శిలాఫలకాన్ని ఆధారంగా తీసుకుని పూర్తి స్థాయి చారిత్రక పరిశోధన చేపట్టాలి. ప్రభుత్వ రికార్డులు, స్వాతంత్ర్య సమరయోధుల జాబితాలు, పాత పత్రాలు, స్థానిక పెద్దల వాంగ్మూలాలు వంటి ఆధారాలను సేకరించి మాగ క్రిసేని–లభు గారి జీవిత విశేషాలను ప్రజలకు తెలియజేయాలి.

**మాగ క్రిసేని–లభు విగ్రహాన్ని ఏర్పాటు చెయ్యాలి**

ముంచంగిపుట్టు మండల కేంద్రంలో ఆయన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి. అల్లంగిపడ గ్రామంలో స్మారక స్థూపం నిర్మించాలి. ప్రతి సంవత్సరం స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం సందర్భంగా అధికారికంగా నివాళులు అర్పించే సంప్రదాయం ప్రారంభించాలి. పాఠశాల విద్యార్థులకు ఆయన గురించి అవగాహన కల్పించాలి. ఒక శిలాఫలకంపై చెక్కబడిన పేరు కేవలం అక్షరాలు కాదు---అది ఒక కుటుంబ గౌరవం, ఒక గిరిజన సమాజ చరిత్ర, ఒక స్వాతంత్ర్య పోరాట యోధుని త్యాగానికి ప్రతీక.

మాగ క్రిసేని–లభు చరిత్రపై ప్రభుత్వం అధికారిక పరిశోధన చేపట్టాలి. శిలాఫలకంలో నమోదైన వివరాలను సమగ్రంగా ధృవీకరించి ప్రజలకు వెల్లడించాలి. లంబసింగిలో నిర్మాణం చేస్తున్న గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల మ్యూజియంలో మాగ క్రిసేని –లభు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి. అదేవిధంగా ముంచింగిపుట్టులోని ఏదైనా పాఠశాలకు, రహదారికి, కమ్యూనిటీ హాల్ కు లైబ్రరీకి "స్వాతంత్ర్య సమరయోధుడు మాగ క్రిసేని–లభు" పేరు పెట్టాలి. తద్వారా వచ్చే తరాలకు స్ఫూర్తినివ్వాలి. ఆయన పేరును భావితరాలకు పరిచయం చేసే విధంగా విద్యా, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలి. పాఠ్యపుస్తకాలలో స్థానం కల్పించాలి. చరిత్రలో మరుగునపడిన గిరిజన వీరులను వెలికితీయడం ఎవరికీ వ్యతిరేకం కాదు. అది భారత స్వాతంత్ర్య చరిత్రను మరింత సంపూర్ణంగా నిలబెట్టే ప్రయత్నం. ప్రభుత్వమే ఏర్పాటు చేసిన శిలాఫలకం ఈరోజు మనల్ని ఒక ప్రశ్న అడుగుతోంది. మాగ క్రిసని పేరు శిలాఫలకంలో ఉంటే ఆయనకు తగిన గౌరవం ప్రజల మనసుల్లో, ప్రభుత్వ చరిత్రలో ఎప్పుడు దక్కుతుంది?" దీని పై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలి.

ప్రత్యేక పరిశోధనాత్మక కథనం సేకరణ – షెడ్యూల్ తెగల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి వెంగడ నీలకంఠం

## పర్యావరణ పరిరక్షణే నిజమైన దేశభక్తి.

- చింతపల్లి డిగ్రీ కళాశాలలో ఘనంగా 'హర్ ఘర్ తిరంగా'
- మొక్కలు నాటిన ప్రిన్సిపల్ డాక్టర్ వి.రమణ.



**చింతపల్లి పెన్ పవర్ ఆగస్టు 14.** పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.రమణ అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం పిలుపునిచ్చిన 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కళాశాల ప్రాంగణంలో ఘనంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.రమణ తన చేతుల మీదుగా మొక్కను నాటి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు జాతీయ జెండాలు చేతబూని దేశభక్తిని చాటుకున్నారు. అనంతరం కళాశాల అధ్యాపకులు, జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) వాలంటీర్లు, విద్యార్థులు, సిబ్బంది కలిసి ఆవరణలో విస్తృతంగా మొక్కలు నాటారు. ?ఈ సందర్భంగా డాక్టర్ వి.రమణ మాట్లాడుతూ.. మొక్కలు నాటడంతోనే మన బాధ్యత అయిపోలేదని, వాటిని కంటికి రెప్పలా సంరక్షించినప్పుడే భవిష్యత్ తరాలకు కాలుష్యరహిత, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించగలుగుతామని సూచించారు. దేశభక్తితో పాటు పర్యావరణ స్పృహను కూడా విద్యార్థులు అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, వాలంటీర్లు, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన మహిళలతో కలసి వరి నాట్లు వేస్తున్న ప్రభుత్వ విప్.



**గుమ్మలక్ష్మీపురం ఆగస్టు 14 పెన్ పవర్.** పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండలం లక్కగూడ గ్రామంలో శుక్రవారం నాడు కురుపాం ఎమ్మెల్యే,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి పొలం బాట పట్టారు.గిరిజన మహిళా రైతులతో కలిసి పొలంలో వరి నాట్లు వేసి వారితో మమేకమయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వ్యవసాయ రంగానికి,రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో రైతుల కోసం అమలు చేసిన వివిధ సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను రైతులకు వివరించారు.వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు,ప్రోత్సాహకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.వరి సాగులో ఆధునిక పద్ధతులను పాటిస్తూ నాణ్యమైన విత్తనాలు,ఎరువులు,ప్రభుత్వ రాయితీ పథకాలను వినియోగించుకోవడం ద్వారా అధిక దిగుబడులు సాధించాలని ఎమ్మెల్యే సూచించారు.రైతుల సమస్యలను తెలుసుకుని,వాటి పరిష్కారానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.గిరిజన మహిళా రైతులతో కలిసి పొలంలో వరి నాట్లు వేయడంతో ఎమ్మెల్యేను చూసేందుకు స్థానిక రైతులు,గ్రామస్తులు ఆసక్తి చూపారు.కార్యక్రమంలో కురుపాం ఏఎంసి చైర్ పర్సన్ కద్రక కళావతి,మండల కన్వీనర్ అడ్డాకుల నరేష్,పాడి సుదర్శన్ రావు,మండంగి భూషణరావు,కూటమి నాయకులు,కార్యకర్తలు,రైతులు,మహిళా రైతులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన నగర పోలీసు కమిషనర్

**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ విశాఖపట్నం:** రేపు జరగనున్న 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నేపథ్యంలో నగర పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి, ఐపీఎస్., ఆర్మ్డ్ రిజర్వ్ పరిసరాలు, వేడుకల వేదిక, ప్రముఖుల భద్రతా ఏర్పాట్లు, పోలీసు సిబ్బంది కవాతు ఏర్పాట్లను పరిశీలించారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథి రాక సమయం, జెండా వందనం, అతిథుల గౌరవ వందనం తదితర కార్యక్రమాల నిర్వహణపై కమిషనర్ సమీక్షించారు. అనంతరం కవాతు పరిశీలన వాహనంలో వెళ్లి ఆర్మ్డ్ రిజర్వ్ బలగాలు, సివిల్ పోలీసులు, హోంగార్డుల కవాతు ఏర్పాట్లను పరిశీలించారు. పోలీసు కవాతు సాధనను వీక్షించి వివిధ విభాగాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, ఎటువంటి అసౌకర్యం తలెత్తకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ తగిన భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వేడుకల్లో నిర్వహించే ప్రతి కార్యక్రమానికి కేటాయించిన సమయం, ఇతర అంశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం వేడుకలకు హాజరయ్యే ప్రముఖులు, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులు, ఉన్నతాధికారులు, ప్రజల కోసం ఏర్పాటు చేయనున్న గ్యాలరీలు,



వారికి కల్పించాల్సిన భద్రతా సౌకర్యాలపై అధికారులతో చర్చించారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని పోలీసు కమిషనర్ ఆదేశించారు.

# కన్యకాపరమేశ్వరి ఆలయంలో వైభవంగా శ్రావణమాస పూజలు



**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ విశాఖపట్నం, ఆగస్టు 14:** వన్‌టౌన్ కురుపాం మార్కెట్ ప్రాంతంలోని కన్యకాపరమేశ్వరి దేవాలయంలో శ్రావణమాస ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శ్రావణమాసం తొలి శుక్రవారం సందర్భంగా అమ్మవారు రజిత వస్త్రాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

ఈ సందర్భంగా ఉదయం 6 గంటలకు అమ్మవారి బాలాలయంలో శుద్ధజలం, పాలు, పెరుగు, తేనె, గంధం, పసుపు, కుంకుమ, వివిధ రకాల పండ్ల రసాలతో సహా 108 ద్రవ్యాలతో క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారికి రజిత వస్త్రాలంకరణతో పాటు 108 బంగారు పుష్పాలతో నివేదన సమర్పించారు.

దేవాలయ ప్రాంగణంలో మహిళలు సామూహికంగా లలితాసహస్రనామ పారాయణం నిర్వహించారు. దేవస్థాన ఆస్థాన పురోహితులు ఆర్.బి.బి. కుమారశర్మ నేతృత్వంలో శ్రీమహాలక్ష్మి దేవికి మహిళలచే సామూహిక లక్ష్మీసహస్ర కుంకుమార్చన నిర్వహించారు. కార్యక్రమ వివరాలను దేవాలయ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు ఆరిశెట్టి దినకర్, పెనుగొండ కామరాజు తెలిపారు. శ్రావణమాస ఉత్సవ కార్యనిర్వాహక సభ్యురాళ్లు కడిమిశెట్టి దంతేశ్వరి, కొత్తా లక్ష్మి, కొత్తా ఉమామహేశ్వరి పూజా కార్యక్రమాల గురించి వివరించారు.

క్యూ లైన్లలో వేచి ఉన్న భక్తులకు, సామూహిక పూజల్లో పాల్గొన్న మహిళలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు దేవస్థాన సంఘ కోశాధికారి దోమ వెంకట బాలాజీ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనగా, అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

# ఉపాధి హామీ పనులపై ఆంజనేయులు ఆరా!

- కూలీలతో ముఖాముఖి.. వేతనాలు, సౌకర్యాలపై దృష్టి



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్టు 14:** మండల పరిధిలోని ఆర్వీనగర్‌లో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను వైకాపా నాయకుడు అరికట్ల ఆంజనేయులు శుక్రవారం పరిశీలించారు. అటవీ ప్రాంతంలో జరుగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి కూలీలతో మాట్లాడి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం నేపథ్యంలో పని ప్రదేశాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాల సమయంలో కూలీలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కూలీలకు పని ప్రదేశాల్లో కనీస సదుపాయాలు కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. నిబంధనల ప్రకారం కూలీలందరికీ సక్రమంగా వేతనాలు అందేలా చూడాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, వైకాపా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెదవలసలో 'హర్ ఘర్ తిరంగా' సందడి



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్టు 15:** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని 'హర్ ఘర్ తిరంగా' ప్రచారంలో భాగంగా పెదవలసలో శుక్రవారం దేశభక్తి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సీఆర్‌పీఎఫ్ ఏ/234 బెటాలియన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలు, ప్రభుత్వ శాఖల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాలు జరిగాయి. తొలుత సీఆర్‌పీఎఫ్ జవాన్లు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని నినాదాలు చేస్తూ ర్యాలీ సాగింది. అనంతరం స్థానిక పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పీహెచ్‌సీ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి సామూహికంగా 'వందేమాతరం' ఆలపించారు. ఆ తర్వాత పెదవలస మార్కెట్ వీధుల గుండా దేశభక్తి ర్యాలీ నిర్వహించారు. సీఆర్‌పీఎఫ్ జవాన్లు, విద్యార్థులు, స్థానికులు ఉత్సాహంగా పాల్గొని జాతీయ ఐక్యతను చాటారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. సీఆర్‌పీఎఫ్ కంపెనీ కమాండర్ గిరిజా శంకర్ రావత్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి. సత్యనారాయణ, పీహెచ్‌సీ వైద్యాధికారులు డాక్టర్ కె. పృథ్వీష, డాక్టర్ బి. చందన్‌కుమార్, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంతో సీఆర్‌పీఎఫ్ జవాన్లు, స్థానిక ప్రజల మధ్య అనుబంధం మరింత బలోపేతమైందని నిర్వాహకులు తెలిపారు.ం

# దక్షిణంలో ఘనంగా హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ



**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ విశాఖపట్నం, ఆగస్టు 14:** స్వాతంత్ర్య దినోత్సవ ప్రచార కార్యక్రమంలో భాగంగా విశాఖ దక్షిణ నియోజకవర్గంలో హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీలో దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొని జాతీయ జెండాతో దేశభక్తి స్ఫూర్తిని చాటారు.

జీవీఎంసీ గాంధీ బొమ్మ ఆవరణలో మొక్కలు నాటిన అనంతరం ఎమ్మెల్యే బైక్ ర్యాలీని ప్రారంభించారు. గాంధీ బొమ్మ జంక్షన్ నుంచి డాబా గార్డెన్స్, జగదాంబ జంక్షన్ మీదుగా టర్నర్ చౌల్ట్రీ వరకు ర్యాలీ సాగింది. పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు, యువత, జీవీఎంసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ద్వారా స్వాతంత్ర్య సమరయోధులను గౌరవించడం, వారి త్యాగాలను స్మరించుకోవడం, దేశభక్తి భావనను పెంపొందించడం, జాతీయ ఐక్యతా స్ఫూర్తిని బలోపేతం చేయడం లక్ష్యమన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటాలని, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, కూటమి నాయకులు, జీవీఎంసీ అధికారులు, సిబ్బంది, పార్టీ కార్యకర్తలు, యువత తదితరులు పాల్గొన్నారు.

# నిలిచిపోయిన ఆర్టీసీ బస్సు సర్వీసులు పునరుద్ధరించాలి



మారుమూల ప్రాంతాల ప్రజలకు తప్పని రవాణా కష్టాలు

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్టు 14:** మారుమూల ప్రాంతాల ప్రజల రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకుని గతంలో నడిచిన ఆర్టీసీ బస్సు సర్వీసులను తక్షణమే పునరుద్ధరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. విశాఖపట్నం--మల్కాన్‌గిరి, నర్సీపట్నం--చిత్రకొండ, కమం--జైపూర్ తదితర మార్గాల్లో గతంలో ప్రతిరోజూ బస్సులు అందుబాటులో ఉండేవి. ముఖ్యంగా నర్సీపట్నం--చిత్రకొండ మధ్య మధ్యాహ్నం ఒక బస్సుతో పాటు రాత్రి నైట్‌హాల్ట్ సర్వీసు ఉండేది. ప్రస్తుతం ఆయా సర్వీసులు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విశాఖపట్నం నుంచి భద్రాచలం వరకు గతంలో సాయంత్రం 6 గంటలకు, 7.30 గంటలకు రెండు బస్సులు నడిచేవి. ప్రస్తుతం 7.30 గంటల సర్వీసు మాత్రమే కొనసాగుతోంది. రహదారుల పరిస్థితి సరిగా లేకపోవడంతో ఇతర రోజువారీ సర్వీసులు నిలిచిపోయినట్లు స్థానికులు చెబుతున్నారు. అదేవిధంగా విజయనగరం నుంచి భద్రాచలం వరకు ఉదయం 5 గంటలకు నడిచే బస్సు సర్వీసును కూడా నిలిపివేశారు. బస్సు సర్వీసులు లేకపోవడంతో మారుమూల గ్రామాల ప్రజలు ఉద్యోగాలు, వ్యాపారాలు, విద్య, వైద్యం తదితర అవసరాల కోసం ప్రయాణించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజా రవాణా సౌకర్యం అందుబాటులో లేకపోవడంతో రోజువారీ కార్యకలాపాలపై ప్రభావం పడుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధారకొండ నుంచి హగ్రహారం, గదబ నేరేడుపల్లి, సంతనేరుపల్లి, కాట్రగడ్డ మీదుగా చిత్రకొండకు వెళ్లే షార్ట్‌కట్ మార్గం గతంలో ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండేది. తక్కువ దూరంలోనే చిత్రకొండకు చేరుకునే అవకాశం ఉండేది. అయితే గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు ఈ మార్గంలోని పలు వంతెనలు దెబ్బతినడంతో పాటు రహదారి గోతులమయమైంది. దీంతో ప్రస్తుతం ఈ మార్గంలో ప్రయాణం కష్టసాధ్యంగా మారింది. సంబంధిత ప్రభుత్వ శాఖలు రహదారి పరిస్థితిని తక్షణమే పరిశీలించి దెబ్బతిన్న వంతెనలకు మరమ్మతులు, అవసరమైన చోట పునర్నిర్మాణం, రహదారి అభివృద్ధి పనులను చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. రహదారులను మెరుగుపరిచి సురక్షితమైన ప్రయాణ సదుపాయం కల్పించడంతో పాటు నిలిపివేసిన ఆర్టీసీ బస్సు సర్వీసులన్నింటినీ వీలైనంత త్వరగా పునరుద్ధరించాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా డీసీఐ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ విశాఖపట్నం, ఆగస్టు 14:** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (డీసీఐ) ఆధ్వర్యంలో విశాఖపట్నంలోని కార్పొరేట్ కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. హెల్పింగ్ హార్ట్స్, రోటరీ బ్లడ్ సెంటర్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డీసీఐ ఉద్యోగులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

డీసీఐ ఎండీ, సీఈఓ కెప్టెన్ ఎస్. దివాకర్ శిబిరాన్ని ప్రారంభించి స్వయంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చని, అత్యవసర వైద్య పరిస్థితుల్లో రక్తం ఎంతో కీలకమని పేర్కొన్నారు. సామాజిక బాధ్యతగా ఉద్యోగులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయమన్నారు.

శిబిరంలో సుమారు 26 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేయగా, మొత్తం 30 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. రక్తదానం చేసిన ఉద్యోగులు, సిబ్బందికి డీసీఐ ప్రతినిధులు ప్రశంసా పత్రాలను అందజేశారు.

భవిష్యత్తులోనూ సమాజ సంక్షేమానికి దోహదపడే సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని డీసీఐ ప్రతినిధులు తెలిపారు.

# స్థానిక ఎన్నికల్లో టీడీపీ--బీజేపీ--జనసేన కూటమి ఉమ్మడి పోటీ

పార్టీ అధిష్టానం నిర్ణయమే తుది.. ధిక్కరిస్తే కఠిన చర్యలు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్టు 14:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ (టీడీపీ), భారతీయ జనతా పార్టీ (బీజేపీ), జనసేన పార్టీ కూటమిగా ఉమ్మడిగా బరిలోకి దిగనున్నట్లు ఆయా పార్టీల మండల అధ్యక్షులు స్పష్టం చేశారు. పార్టీ అధిష్టానం తీసుకున్న నిర్ణయం మేరకు ఎన్నికల విధివిధానాలను ఖరారు చేస్తున్నామని వారు ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి తరఫున పోటీ చేసే అభ్యర్థుల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని నాయకులు పేర్కొన్నారు. అధిష్టానం ఖరారు చేసిన అభ్యర్థులకు మాత్రమే కూటమి తరఫున సీట్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు. పార్టీ నిర్ణయాలను ధిక్కరించి సొంత అజెండాలతో చిల్లర రాజకీయాలకు పాల్పడే వారిపై కఠిన క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు. అవసరమైతే పార్టీ నుంచి బహిష్కరించేందుకు కూడా వెనుకాడబోమని తేల్చి చెప్పారు. ఎన్నికల వ్యూహంలో భాగంగా మండలంలోని ప్రతి పంచాయతీలో క్షేత్రస్థాయిలో కార్యకర్తల అభిప్రాయాలను సేకరిస్తున్నామని తెలిపారు. కార్యకర్తలు, నాయకులు, కూటమి శ్రేణులందరినీ సమన్వయం చేసుకుంటూ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా మూడు పార్టీల శ్రేణులు సమష్టిగా పనిచేస్తాయని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమికి ఘన విజయం సాధించేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని మండల అధ్యక్షులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పోత్తూరు కొండలరావు, ప్రధాన కార్యదర్శి ఎంపిటిసి పసుపులేటి నాగమణి,ఎంపీటీసీ రీమల రాజేశ్వరి, బిజెపి మండల అధ్యక్షుడు కాకూరు శేఖర్, మాజీ సర్పంచ్ సిరిబాల బుజ్జి బాబు, బిజెపి నాయకులు చల్లంగి అచ్యుత్, బోండ్ల చిరంజీవి, ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థినులకు న్యాయ విజ్ఞానంపై అవగాహన

రింతాడ జీటీడబ్ల్యూహెచ్ బాలికల పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు14:** విద్యార్థినులు తమ హక్కులు,చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని చింతపల్లి ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ జడ్జి డి. శ్రీభరణి సూచించారు. గూడెం కొత్తవీధి మండలం రింతాడ జీటీడబ్ల్యూహెచ్ బాలికల పాఠశాలలో ఆమె ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు న్యాయ విజ్ఞానానికి సంబంధించిన పలు అంశాలను వివరించారు. ముఖ్యంగా బాలికల రక్షణకు సంబంధించిన పోక్సో చట్టం, బాలల హక్కులు, చట్టపరమైన రక్షణ, సమస్యలు ఎదురైనప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. విద్యార్థినులు ఎటువంటి సమస్య ఎదురైనా భయపడకుండా సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో గూడెం కొత్తవీధి సీఐ సుధాకర్, ఎస్సై సురేష్ పాల్గొని విద్యార్థినులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. మహిళలు, బాలికల భద్రతకు సంబంధించిన చట్టాలు, పోలీసుల సహాయం పొందే విధానం తదితర విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, పారా లీగల్ వాలంటరీలు పనసల చిట్టిబాబు,కిముడు బిలస్కర్ రావు,కవడం కృష్ణ, విద్యార్థినులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నర్సీపట్నం మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు శ్రీకారం



**నర్సీపట్నం, పెన్ పవర్ (ఆగస్టు 14):** నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులు వేగం పుంజుకున్నాయని రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి చింతకాయల పద్మావతి అన్నారు. శుక్రవారం 17వ, 18వ వార్డుల్లో పలు అభివృద్ధి పనులను ఆమె ప్రారంభించారు.

18వ వార్డు బలిఘట్టంలో వి ఎమ్ ఆర్ డి ఎ, 15వ ఆర్థిక సంఘం, డి ఎమ్ ఎఫ్ టి నిధులతో రూ.1.14 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లు, డ్రైనేజీలను ప్రారంభించారు. 17వ వార్డులో రూ.58.20 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టుల పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ అయ్యన్నపాత్రుడు కృషితో నర్సీపట్నం మున్సిపాలిటీ అభివృద్ధి పనులకు రూ.32 కోట్ల నిధులు తీసుకొచ్చినట్లు తెలిపారు. ఇప్పటివరకు 189 రోడ్లు, కాలువలు తదితర పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. తాగునీటి పథకం కోసం భారీగా నిధులు మంజూరయ్యాయని, ఏడాదిన్నరలో ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా నీరు అందించే లక్ష్యంతో పనిచేస్తున్నామని వెల్లడించారు. బలిఘట్టం డంపింగ్ యార్డులో పేరుకుపోయిన చెత్తను తొలగించేందుకు చర్యలు చేపట్టామని, వ్యర్థాల నిర్వహణ, ప్రాసెసింగ్‌కు అవసరమైన సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మిగిలిన పెండింగ్ పనులను కూడా దశలవారీగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆదిలక్ష్మి, జి.ఎన్.ఆర్, శెట్టి మోహన్, స్థానిక నాయకులు, కూటమి శ్రేణులు, ప్రజలు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య వేడుకల స్ఫూర్తితో హరిత సంకల్పం

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఆగస్టు 14 :** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహిస్తున్న 'పార్ట్నర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్' కార్యక్రమంలో భాగంగా సమా చార పౌర సంబంధాల శాఖ, సెట్విస్ కార్యాలయాల ప్రాంగణా ల్లో శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, హరితాభివృద్ధి లక్ష్యాల సాధనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలనే సందేశంతో అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొన్నారు.సమాచార శాఖ డీడీ కె. సదారావు, డీపీఆర్వో ఎస్. జానకమ్మ, సెట్విస్ సీఈవో ఎం. రమ్య, జిల్లా ఉద్యానవన శాఖ అధికారిణి శ్యా మల మొక్కలు నాటి నీరు పోశారు. నాటిన మొక్కల సంరక్ష ణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అం దిచేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను స్వీకరించాలని వారు పిలుపునిచ్చారు.

హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా కార్యాలయ ప్రాంగ ణంలో జాతీయ జెండాను ఎగురవేసి అధికారులు, సిబ్బంది వందనం సమర్పించారు. స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తిని ప్రతిబింబించేలా రెండు కార్యాలయాలను త్రివర్ణ పతాక రంగు ల విద్యుద్దీపాలతో అలంకరించారు. దీంతో కార్యాలయ ప్రాంగ ణాలు విద్యుద్దీపాల వెలుగులతో శోభాయమానంగా దర్శనమిచ్చాయి.

ఈకార్యక్రమంలో ఏఈఐఈ సీహెచ్. శ్రీనివాసరావు, డివిజనల్ పీఆర్వో డి. నారాయణరావు, ఏఐఈ ఎ. రామకృష్ణతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ. వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## విద్యుత్ వెలుగుల్లో ప్రభుత్వ కార్యాలయాలు

✸ రంగురంగుల కాంతుల్లో సూపర్ లకు ఆకట్టుకున్న ప్రభుత్వ కార్యాలయాలు



**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 14 :** 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ప్రభుత్వ కార్యాలయాలు సర్వం సిద్ధం అయ్యాయి. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు విద్యుత్ వెలుగులతో నింపాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు విద్యుత్ వెలుగులతో గత మూడు రోజులుగా వెలుగుతున్నాయి, కాగా తాసిల్దార్ కార్యాలయంలో ప్రసాదరావు ఆధ్వర్యంలో, అలాగే ఎంపీడీవో కార్యాలయంలో జిడివి ప్రసాదరావు ఆధ్వర్యంలో విద్యుత్ వెలుగులు నింపారు. అలాగే మండలంలోని ఉన్న 17 స్వర్ణ గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు విద్యుత్ వెలుగులు నింపారు. దీనితో సూపర్ లు మునిపెన్నడూ లేని విధంగా ప్రభుత్వ కార్యాలయాలు ముస్తాబు అయ్యాయని పలువురు అనుకుంటున్నారు.

## కాకరపాడు- కొయ్యూరు వరకు డబల్ లైన్ రోడ్డు వెయ్యాలి...!

ట్రైబల్ కమిషన్ చైర్మన్ కి వినతి పత్రం అందించిన గిరిజనులు



**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 14:**కాకరపాడు నుండి కొయ్యూరు వరకు డబల్ లైన్ రోడ్డు వేయాలని రాజేంద్రపాలెం "పీసా" మాజీ ఉపాధ్యక్షులు కాకర స్వామినాయుడు, చీడి పాలెం పంచాయతీ కి చెందిన శెట్టి అబ్బాయి దొర కలిసి ఆంధ్రప్రదేశ్ చెడ్యూల్ తెగ ( ఎస్ టి ) కమిషన్ చైర్మెన్ కి కొయ్యూరు పర్యటనలో భాగంగా వినతిపత్రం అందించారు కాకరపాడు నుండి కొయ్యూరు వరకు ప్రధాన కార్యాలయాలు ఉన్న మండలకేంద్రం చీడిపాలెం పరిధి సింగవరం, రాజేంద్రపాలెం నుండి కొయ్యూరు వరకు అనేక సందర్భాలలో ప్రజలనుండి ప్రజా ప్రతినిధులవరకు డబల్ రోడ్డు వేయమని కోరు తున్నారని, డబల్ రోడ్డువేయటం ద్వారా ఎవరికి నష్టం వాటిల్లదని ,ఒక్క కొయ్యూరు మండలం కేంద్రం అభివృద్ధికి నోచుకోలేదని, దీనిపై ట్రైబల్ చైర్మెన్ సమీక్షించి డబల్ రోడ్డుకు తగిన చర్యలు తీసుకోవాలని, రాజేంద్రపాలెం "పీసా"మాజీ ఉపాధ్యక్షులు కాకర స్వామినాయుడు, చీడి పాలెం గ్రామానికి చెందిన శెట్టి అబ్బాయిదొర, వినతి పత్రం అందించి నట్టు తెలిపారు, ఈ కార్యక్రమం లో బూరుగు వెంకటరావు పాల్గొన్నారు.

## మారుమూల ప్రాంతాల సమస్యలను పరిష్కర చర్యలు...!



మండలంలో ఎస్టీ కమిషన్ చైర్మన్ సుడిగాలి పర్యటన...

**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 14:** ఏజెన్సీ ప్రాంతంలో మారుమూల గ్రామాల్లో నెలకొన్న సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని బూదరాళ్ల పంచాయతీ పరిధి పలు గ్రామాల్లో ఇటీవల వనవాసి కళ్యాణాశ్రమం ప్రతినిధి డివిడి ప్రసాద్, బిజెపి నేతలు పర్యటించి అక్కడి సమస్యలను తెలుసుకున్నారు. దీనిలో భాగంగా బాలరేవుల జువిరేవుల తోకల పాలెం గోధుమ లంక తదితర పలు గ్రామాల్లోని పాఠశాలలు శిధిలావస్థలో ఉండడంతో పాటు గొర్రెల మెట్ట పాఠశాల పూర్తిగా శిథిలమై పాఠశాలను చర్చిలో నిర్వహిస్తుండటాన్ని వారు గుర్తించారు. ఈ సమస్యలను రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ బొజ్జిరెడ్డి దృష్టికి బిజెపి జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి జుర్రా గౌరీ పార్వతి, వనవాసి కళ్యాణ ఆశ్రమం ప్రతినిధి డివిడి ప్రసాద్ తీసుకెళ్లారు. దీంతో స్పందించి ఆయా గ్రామాలను సందర్శించేందుకు వచ్చిన ఆయన మారుమూల ప్రాంతాల్లో సుడిగాలి పర్యటన చేశారు.

జువ్విరేవుల, బాలరేవుల , గరిమండ పాఠశాలను సందర్శించి తనిఖీ చేశారు. బాలరేవుల పాఠశాల పూర్తి శిథిలావస్థలో ఉండటాన్ని చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవన మరమ్మతులకు తక్షణం చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయనున్నట్టు తెలిపారు. చర్చిలో నిర్వహిస్తున్న గొర్రెలమెట్ట పాఠశాలలను సందర్శించి వివరాలను ఎంఈఓ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిద్ధమైన పాఠశాల భవనాన్ని సందర్శించి పరిశీలించారు. రెండేళ్ల క్రితం పాఠశాల పై కప్పు ఎగిరిపోవటంతో శిథిలావస్థకు చేరిందని అయితే దీన్ని తాత్కాలికంగా మరమ్మత్తులు చేపట్టి నూతన భవన మంజూరుకు నివేదిస్తానన్నారు. అలాగే గ్రామంలో 48 మంది చిన్నారులు ఉన్నప్పటికీ అంగన్వాడి కేంద్ర భవనం లేకపోవడంతో అంగన్వాడి కేంద్ర భవన నిర్మాణానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. గరిమండ పాఠశాలలో 58 మంది విద్యార్థులు ఉన్న ఒకే టీచర్ ఉండడంతో రెండో టీచర్ నియామకానికి చర్యలు చేపట్టాలని ఎంఈఓ నాదేశించారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలో నెలకొన్న పలు సమస్యల పరిష్కారం కోరుతూ స్థానికులు ఆయనకు వినతి పత్రాలు సమర్పించారు. అలాగే గొర్రెలమెట్ట లో అసంపూర్తి నిర్మాణంలో ఉన్న జన్ మన్ గృహ నిర్మాణాలు చెల్లింపుల విషయమై హౌసింగ్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ పరిధిలో కేంద్ర ప్రభుత్వం నిధులతో అమలు అవుతున్న సంక్షేమ పథకాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం పంచాయతీ పరిధిలో జరుగుతున్న 16 రోడ్ల నిర్మాణ పనులు నాణ్యతయుతంగా చురుగ్గా సాగేలా చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు శివకుమార్, ఏఎంసీ చైర్ పర్సన్ మంగతల్లి, ఎంఈఓ సింహాచలం, ఏటిడబ్ల్యూఓ క్రాంతి కుమార్, హౌసింగ్ ఏఈ దామోదర్, గోవింద్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి స్వప్నకుమారి, అల్లూరి జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి గౌరీపార్వతి పంచాయతీ, రెవెన్యూ శాఖ సిబ్బంది, వనవాసి ప్రతినిధులు డివిడి ప్రసాద్, నాగేశ్వరరావు బిజెపి నేతలు పద్మరాజు చక్రరావు అప్పలరాజు, లీలావతి, అర్జున్ రెడ్డి దేవుడు, చిన్నిరాజు,త్రినాద్, అన్నపూర్ణ, వెంకటేష్ సన్యాసిరావు తదితర పలువురు పాల్గొన్నారు.

## విశాఖ నీటి సంక్షోభంపై వాసుపల్లి ఆందోళన

**ఖాళీ బిందెలతో మహిళల నిరసన.**

**నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని డిమాండ్**

**2 టీఎంసీల నీటి అవసరాన్ని తేలిగ్గా తీసుకోవద్దు**

**ప్రతిరోజూ 40 కోట్ల లీటర్ల అవసరం.**

**డేటా సెంటర్‌కు 180 కోట్ల లీటర్లు ఎలా సరఫరా చేస్తారు?**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్,ఆగస్టు 14. :**విశాఖ నగరంలో నెలకొన్న నీటి సంక్షోభాన్ని తక్షణమే పరిష్క రించాలని డిమాండ్ చేస్తూ దక్షిణ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం జగదాంబ జంక్షన్ వద్ద ఆందోళన నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు ఖాళీ బిందెలతో నిరసనలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ, మాజీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యక ర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్‌కుమార్ మాట్లాడుతూ.. చంద్రబాబు పాలనలో రాష్ట్రం అతివృష్టి, అనావృష్టి పరిస్థితులను ఎదుర్కొంటోందని విమర్శించారు. ప్రశాంత విశాఖ నగరంలో ఎన్నడూ లేని విధంగా ప్రజలు నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశా రు. పలు ప్రాంతాల్లో రెండు రోజులకు ఒకసారి నీటి సరఫరా జరుగుతోందని, కొన్ని ప్రాంతాల్లో కలుషితమైన నీరు వస్తోంద ని ఆరోపించారు.విశాఖ నగరానికి ప్రతిరోజూ సుమారు 40 కోట్ల లీటర్ల నీరు అవసరం కాగా, ప్రస్తుతం 32 కోట్ల లీటర్లు మాత్రమే సరఫరా అవుతున్నాయని, దీంతో 8 కోట్ల లీటర్ల కొరత ఏర్పడుతోందని తెలిపారు. జీవీఎంసీ ఆదాయంలో నీటి సరఫరాకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదని విమర్శించారు.

డేటా సెంటర్‌కు సంబంధించి వాసుపల్లి మాట్లాడుతూ.. ప్రస్తుతం ప్రజల అవసరాలకు సరిపడా నీటిని అందించలేని పరిస్థితుల్లో భారీగా నీటిని వినియోగించే డేటా సెంటర్‌కు ఎలా సరఫరా చేస్తారని ప్రశ్నించారు. విశాఖకు 2 టీఎంసీల నీరు మాత్రమే అవసరమని ఎంపీ భరత్ చేసిన వ్యాఖ్యలను ఆయన తప్పుబట్టారు. "2 టీఎంసీలు అంటే మూడు అక్షరాలు కాదు.. దాని వెనుక ఉన్న నీటి అవసరాన్ని అర్థం చేసుకోవాలి" అని వ్యాఖ్యానించారు.నగరంలో ఇప్పటికే మేఘాద్రిగెడ్డ, ముడసరిలోవ వంటి జల వనరుల్లో నీటి నిల్వలు తగ్గిపోయాయని, భూగర్భ జలమట్టాలు పడిపోయా యని తెలిపారు. డేటా సెంటర్ పూర్తిస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించకముందే నీటి సమస్య తీవ్రంగా ఉంటే భవిష్య త్తులో పరిస్థితులు మరింత ఆందోళనకరంగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు. నీటి కొరత కారణంగా పశు పక్ష్యాదు లు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు.

విశాఖలోని నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు, ప్రజల నీటి అవసరాలకు భంగం కలిగించే విధంగా చేపట్టే ప్రాజెక్టులపై ప్రభుత్వం పునరాలోచించాలని వాసుపల్లి డిమాండ్ చేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులకు నిధులు కేటాయించాలని సూచించారు.

డిప్యూటీ సీ.ఎం. పవన్ కల్యాణ్ ప్రజా సమస్యలపై మరింత దృష్టి సారించాలని ఆయన అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైతే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ మాట్లాడుతూ విశాఖలో తీవ్రంగా మారుతున్న నీటి సమస్యను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో స్టేట్ జాయింట్ సెక్రటరీ లింగం శ్రీను, ఉత్తరాంధ్ర ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ చెన్నా జానకిరామ్, మాజీ కార్పొరేటర్లు, జిల్లా, నగర విభాగాల నాయకులు, వార్డు అధ్య క్షులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, మహిళా నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ




**నర్సీపట్నం, పెన్ పవర్ (ఆగస్టు 14) :**
80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చెట్టుపల్లి ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం దేశభక్తి ర్యాలీ ఘనంగా నిర్వహించారు.

పాఠశాల కమిటీ చైర్మన్ పి. ఈశ్వరరావు, ప్రధానోపాధ్యాయిని సరోజిని ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో విద్యార్థులు చేతుల్లో జాతీయ జెండాలను పట్టుకుని దేశభక్తి నినాదాలతో గ్రామ వీధుల్లో ఉత్సాహంగా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవాన్ని గౌరవంగా జరుపుకోవాలని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని దేశభక్తిని చాటిచెప్పారు. జాతీయ పతాకం దేశ ఐక్యత, సమగ్రతకు ప్రతీక అని, ప్రతి పౌరుడు తిరంగాను గౌరవించి దేశాభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.

## గంజాయి, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి-టౌన్ సిఐ గఫూర్



**నర్సీపట్నం, పెన్ పవర్ (ఆగస్టు 14) :** యువత గంజాయి, ఇతర మాదకద్రవ్యాలకు ఆకర్షితులు కాకుండా అవగాహన కల్పించడంలో భాగంగా నర్సీపట్నం టౌన్ పోలీసులు శుక్రవారం బైపురెడ్డిపాలెంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో గంజాయి వ్యతిరేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో టౌన్ సిఐ గఫూర్, ఎస్ఐ ఉమా మహేశ్వరరావు పాల్గొని విద్యార్థులకు గంజాయి వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, మానసిక, సామాజిక, కుటుంబపరమైన దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ తమ భవిష్యత్తును లక్ష్యంగా చేసుకుని విద్య, నైపుణ్యాభివృద్ధి, మంచి అలవాట్లపై దృష్టి సారించాలని సూచించారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం విద్యార్థుల చదువు, ఆరోగ్యం, ప్రవర్తనతో పాటు భవిష్యత్తుపై కూడా ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని తెలిపారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, యువత ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని పోలీసులు సూచించారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొని గంజాయి, ఇతర మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని, వాటి వినియోగాన్ని వ్యతిరేకిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# జాతీయ స్ఫూర్తితో దక్షిణంలో హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఆగస్టు 14:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా విశాఖ దక్షిణ నియోజకవర్గంలో శుక్ర వారం బైక్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ ర్యాలీలో పాల్గొని జాతీయ జెండాతో దేశభక్తి స్ఫూర్తిని చాటారు.జీవీఎంసీ గాంధీ బొమ్మ ఆవరణలో మొక్కలు నాటిన అనంతరం ఎమ్మెల్యే బైక్ ర్యాలీని ప్రారం భించా రు. గాంధీ బొమ్మ జంక్షన్ నుంచి డాబా గార్డెన్స్, జగదాంబ జంక్షన్ మీదుగా టర్నర్ చౌల్ట్రీ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా యువత, కూటమి నాయకులు, జీవీఎంసీ అధికారులు, సిబ్బంది తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నా రు.ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ.. హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ద్వారా స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు ప్రజల్లో దేశభక్తి, జాతీ య ఐక్యతా భావాన్ని మరింత పెంపొందించడమే లక్ష్యమ న్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి స్వాతం త్ర్య స్ఫూర్తిని చాటాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, కూటమి నాయకులు, జీవీఎంసీ అధికారులు, సిబ్బంది, పార్టీ కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.

## 46 పాఠశాలల్లో అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల నియామకం



**గూడెంకొత్తవీధి,పెన్ పవర్,ఆగస్టు 14:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలంలోని 46 ఎంపీపీ, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో 2026--27 విద్యా సంవత్సరానికి అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు గూడెం కొత్త వీధి ఎంఈఓ-1 ఎల్ రాంబాబు తెలిపారు.అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లకు నెలకు రూ.10 వేల చొప్పున గౌరవ వేతనం అందించనున్నట్లు పేర్కొన్నారు. అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ నెల 16 నుంచి 21వ తేదీ వరకు దరఖాస్తులు సమర్పించవచ్చని తెలిపారు.దరఖాస్తులను గూడెంకొత్తవీధి మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో స్వీకరిస్తామని విద్యాశాఖ అధికారులు వెల్లడించారు. అభ్యర్థులు నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## నీట్--ఎస్‌ఎస్‌లో ఏఎంసీ విద్యార్థిని సత్తా

డీఎం నియోనాటాలజీ సీటు కైవసం



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఆగస్టు 14 :**ఆంధ్ర వైద్య కళాశాల (ఏఎంసీ) పీడియాట్రిక్స్ విభాగానికి చెందిన వైద్య విద్యార్థిని జాతీయ స్థాయి నీట్--ఎస్ఎస్ పరీక్షలో ప్రతిభ కనబరిచి ప్రతిష్ఠాత్మక డీఎం నియోనాటాలజీ సీటు సాధించారు.ఇటీవల నిర్వహించిన నీట్--ఎస్ఎస్ పరీక్షకు దేశవ్యాప్తంగా వేలాది మంది పీడియాట్రిషియన్లు హాజరుకాగా, ఏఎంసీ--కేజీహెచ్ పీడియాట్రిక్స్ విభాగంలో పీజీ పూర్తి చేసిన డా. జి. గాయత్రి స్వతంత్ర శ్రీ పీడియాట్రిక్స్ గ్రూప్‌లో ఆల్ ఇండియా ర్యాంక్ 279 సాధించారు.

దేశవ్యాప్తంగా డీఎం నియోనాటాలజీలో సుమారు 40 సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్న నేపథ్యంలో, తీవ్ర పోటీని అధిగమించి బెంగళూరులోని ప్రతిష్ఠాత్మక సెయింట్ జాన్స్ నేషనల్ అకాడమీ ఆఫ్ హెల్త్ సైన్సెస్‌లో డీఎం నియోనా టాలజీ సీటు సాధించడం పట్ల ఏఎంసీ వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి.

ఈ సందర్భంగా ఏఎంసీ ప్రిన్సిపాల్ డా. కె.వి.ఎస్.ఎం. సంధ్యాదేవి, కేజీహెచ్ సూపరింటెండెంట్ డా. ఐ. వాణి డా. గాయత్రి స్వతంత్ర శ్రీని ప్రత్యేకంగా అభినందించారు.

ఆంధ్ర వైద్య కళాశాలలో శిక్షణ పొందిన విద్యార్థులు జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరుస్తూ ఉన్నత సూపర్ స్పెషాలిటీ వైద్య విద్యలో ప్రవేశించడం కళాశాలకూ, పీడియా ట్రిక్స్ విభాగానికీ గర్వకారణమని వారు పేర్కొన్నారు.

## అకడమిక్ ఇన్ స్ట్రక్టర్ల పోస్టులకు దరఖాస్తులు..

**డుంబ్రిగూడ పెన్ పవర్ ఆగస్టు 14:-** ప్రభుత్వ పాఠశాలల్లో అకడమిక్ ఇన్ స్ట్రక్టర్ల పోస్టుల నియామకానికి ఈనెల 16 నుంచి 19 వరకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు స్థానిక మండల విద్యాశాఖ అధికారి ఎస్ సుందర్రావు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ దరఖాస్తులు చేసుకున్న వారికి ఈనెల 29లోగా ఎంపిక ప్రక్రియ పూర్తవుతుందని, వచ్చే నెల ఒకటి నుంచి ఈ విద్యా సంవత్సరం వచ్చే ఏడాది ఏప్రిల్ 30 వరకు ఉంటుందన్నారు. ఈ పోస్టులకు స్థానిక గ్రామంతో పాటు మండలంలోని అభ్యర్థుల అర్హులని, టెట్ ఉత్తీర్ణత అయిన వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఒకవేళ స్థానికంగా అర్హత లేని వారు ఉంటే ఇతరులకు ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. ఈ పోస్టులు పూర్తిగా తాత్కాలికమని, పోస్టుల నియామకానికి జిల్లా కలెక్టర్ చైర్మన్ గా వ్యవహరించి అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ చేపడతారని, ఎంపికైన అభ్యర్థులకు తప్పనిసరిగా బ్యాంక్ ఖాతా తెరిచి ఉండాలని ఆయన కోరారు.

# అకాడమిక్ ఇన్ స్ట్రక్టర్లు నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం




మండల విద్యాశాఖ అధికారి కోడా కృష్ణమూర్తి.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 14.** మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలలో 54 అకాడమిక్ ఇన్ స్ట్రక్టర్ల పోస్టుల నియామకానికి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి కోడా కృష్ణమూర్తి తెలిపారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నామని, స్థానిక గ్రామం, మండల వాసులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ డిగ్రీ, డైట్, టెట్ అర్హత కలిగి ఉండాలన్నారు. కుల ధ్రువీకరణ, ఆధార్ కార్డు సమర్పించాలన్నారు. ఈ నెల 16 నుండి 21 వరకు మండల విద్యాశాఖ కార్యాలయంలో పని దినాలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులను స్వీకరించ బడుతుందన్నారు. పాఠశాలల వారీగా ఖాళీల వివరాలు మండల విద్యాశాఖ కార్యాలయంలో అందుబాటులో ఉందన్నారు. అభ్యర్థులు దరఖాస్తుతో పాటు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు, అన్ని సర్టిఫికెట్ ల మార్క్స్ లిస్ట్ లు, 3 సెట్ల జిరాక్స్ కాపీలు మరియు బ్యాంకు పాస్‌బుక్ జిరాక్స్, రెండు ఫోటోలు తీసుకురావాలనీ సూచించారు. మెరిట్ ప్రతిపాదికన ఎంపిక ప్రక్రియ ఉంటుందన్నారు. ఎంపికైన అభ్యర్థులకు 2026సెప్టెంబర్ 1నుండి 2027 ఏప్రిల్ 30 వరకు తాత్కాలికంగా సేవలు కొరకు తీసుకుంటామన్నారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు 10 వేల రూపాయల గౌరవ వేతనంచెల్లించ బడుతుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు నిర్ణీత తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలనీ, దరఖాస్తులు మండల విద్యాశాఖ కార్యాలయంలో లభిస్తుందన్నారు.

# రింతాడలో 16న ఉచిత నేత్ర వైద్య శిబిరం

**గూడెంకొత్తవీధి,పెన్ పవర్,ఆగస్టు 14:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలం రింతాడ గ్రామంలోని స్వర్ణ గ్రామ సచివాలయంలో ఈ నెల 16న ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.చింతపల్లి, గూడెంకొత్తవీధి మండలాల ఆదివాసీ మాతోట రైతుల మాక్స్, లయన్స్ క్లబ్ చోడవరం ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు.శిబిరంలో కంటి పరీక్షలు, దృష్టి సమస్యల నిర్ధారణతో పాటు అవసరమైన వారికి వైద్యుల సూచనలు అందించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. పరిసర గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




## విద్యార్థినుల భద్రత,వసతి విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి....

డి.ఎర్రవరం బాలికల హాస్టల్‌ను సందర్శించిన రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొండ్రు మరిడయ్య....



**నాతవరం,పెన్ పవర్ (ఆగస్టు 14):** డి.ఎర్రవరం గ్రామంలోని సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ పాఠశాల నిర్వహణలో కొనసాగుతున్న ఇంటిగ్రేటెడ్ బాలికల హాస్టల్‌ను ఏపీ స్టేట్ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొండ్రు మరిడయ్య గురువారం సందర్శించారు. స్థానిక మాజీ సర్పంచ్, నాతవరం మండల టీడీపీ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఇనుప చప్పల సత్యవతితో కలిసి హాస్టల్‌ను పరిశీలించారు.ఈ సందర్భంగా హాస్టల్‌లోని బాలికల వసతి గదులు, బాత్‌రూమ్‌లు, తాగునీటి సదుపాయాలను పరిశీలించారు. హాస్టల్‌లో పరిశుభ్రత బాగానే ఉందని, తాగునీటి సౌకర్యం కూడా సంతృప్తికరంగా ఉన్నట్లు గుర్తించారు. అయితే కొంతమంది సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావడం లేదని తెలుసుకుని, ఇకపై అలా జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.సుమారు 60 మంది విద్యార్థినులు ఉన్న హాస్టల్‌లో ఫ్యాకల్టీ కొరత ఉన్నట్లు గుర్తించిన డైరెక్టర్,అవసరమైన సిబ్బందిని అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. హాస్టల్ గ్రామానికి ఆనుకుని ఉండటంతో భద్రతాపరంగా పెద్దగా ఇబ్బందులు లేవని తెలిపారు.అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సంబంధిత పోలీసు అధికారుల ఫోన్ నంబర్లను హాస్టల్‌లో అందుబాటులో ఉంచుకోవాలని వార్డెన్‌కు సూచించారు.విద్యార్థినుల భద్రత, వసతుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం, వార్డెన్, గెస్ట్ ఫ్యాకల్టీ, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## విశాఖ విమల విద్యాలయం లో ఘనంగా 80 జాతీయ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



-- విద్యార్థులతో భారీ తిరంగ ర్యాలీ, దేశభక్తి కార్యక్రమాలు

**గాజువాక :పెన్ పవర్ ,ఆగస్టు 14** విశాఖ విమల విద్యాలయం, ఉక్కునగరం పాఠశాల నందు ఆగస్టు 15 తేదీన 80వ జాతీయ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని, భారీ తిరంగ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్టేట్ గ్రీనింగ్ అండ్ బ్యూటీఫికేషన్ డైరెక్టర్ మొల్లి పెంటిరాజు హాజరయ్యారు. విశాఖ విమల విద్యాలయంలో ఇటువంటి దేశభక్తి కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో అభినందనీయమని . విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ భావాలను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని . స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆశీస్సులు విశాఖ విమల విద్యాలయానికి ఎల్లప్పుడూ ఉంటాయని మొల్లి అన్నారు .

పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు అనిత జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య సేవలను కొనియాడారు. ఉపాధ్యాయుడు రవిచంద్ర జాతీయ పతాక విశిష్టతతో పాటు భారత స్వాతంత్ర సంగ్రామ చరిత్రను విద్యార్థులకు వివరించారు.అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, సుమారు 800 మందికి పైగా విద్యార్థులు జాతీయ పతాకాలను ధరించి, చేతబట్టి ఉక్కునగరం పరిసర ప్రాంతాల్లో భారీ తిరంగ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థుల దేశభక్తి నినాదాలతో ఉక్కునగరం మార్మోగింది.

విశాఖ విమల విద్యాలయంలో విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ సమైక్యతా భావాలను పెంపొందించేలా నిరంతరం ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని స్థానికులు కొనియాడారు. కార్యక్రమంలో అగనంపూడి అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బలిరెడ్డి సత్యనారాయణ, జాతీయ మానవ హక్కుల సంఘం విశాఖ వింగ్ చైర్మన్, బీజేపీ విశాఖ లీగల్ సెల్ చైర్మన్ ఈశ్వర్ రావు, స్టాఫ్ సెక్రెటరీ బోను సత్యనారాయణ, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు జెర్రిపోతుల మోహన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన తారు రోడ్డును ధ్వంసం చేసిన జేసీబీ సీజ్.....

- రైతులు జాగ్రత్తలు పాటించాలి....
- స్థానిక ఎస్సై వై.తారకేశ్వరరావు...



**నాతవరం,పెన్ పవర్ (ఆగస్టు 14):** నాతవరం--తాండవ మార్గంలో నూతనంగా నిర్మించి ప్రారంభించిన ఆర్‌అండ్‌బీ తారు రోడ్డును జేసీబీతో తవ్వి ధ్వంసం చేసిన ఘటనపై శుక్రవారం పోలీసులు కేసు నమోదు చేశారు. రోడ్డును ధ్వంసం చేసేందుకు ఉపయోగించిన జేసీబీని సీజ్ చేసి కోర్టులో హాజరుపరిచారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వలసంపేట శివారు గ్రామమైన సింహాల మిల్లు సమీపంలో నూతన తారు రోడ్డును జేసీబీతో తవ్వడంతో రోడ్డుపై ప్రయాణించే వాహనదారులకు ప్రమాదకర పరిస్థితి ఏర్పడిందని,అంతేకాకుండా పొలానికి వెళ్లేందుకు రోడ్డుకు ఆనుకుని ఉన్న సుమారు ఆరు అడుగుల బెరమును కూడా జేసీబీతో తవ్వడంతో రోడ్డు మరింత దెబ్బతిన్నట్లు తెలిపారు.ఈ విషయమై అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి,రోడ్డు ధ్వంసానికి ఉపయోగించిన జేసీబీని స్వాధీనం చేసుకున్నామని,అనంతరం కోర్టులో హాజరుపరిచడం జరిగిందన్నారు.నాతవరం మండల రైతులకు ఎస్సై తారకేశ్వరరావు పలు సూచనలు చేశారు.దమ్ము ట్రాక్టర్లు రోడ్డుపైకి వచ్చే సమయంలో రోడ్డుకు ఎలాంటి నష్టం కలగకుండా రిమ్ములు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నిబంధనలు పాటించకుండా రోడ్డు దెబ్బతినేలా ట్రాక్టర్లను నడిపితే కేసులు నమోదు చేసి దమ్ము ట్రాక్టర్లను సీజ్ చేస్తామని ఆయన హెచ్చరించారు.

## ఒడిస్సా నుంచి తమిళనాడుకు తరలిస్తున్న 50 కిలోల గంజాయి పట్టివేత

- ఏడుగురు అరెస్ట్ ఇద్దరు పరారీ ఆరు సెల్ఫోన్లు రెండు స్కూటీలు ఒక ఆటో సీజ్



**జి.మాడుగుల.పెన్ పవర్.ఆగస్ట్(14)** ముందస్తు అందిన సమాచారం మేరకు మత్స్యపురం సెంటర్లో మాటువేసి ఉండగా ఒక ఆటో రెండు స్కూటర్ల మీద ఏడుగురు నిందితులు 50 కిలోల ఎండు గంజాయిని తరలిస్తున్నారని సమాచారంతో ఎస్సై సాయిరాం పడాల్ తమ సిబ్బందితో కలిసి ఏడుగురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు వారి వద్ద నుంచి 50 కిలోల ఎండు గంజాయి 6 సెల్ ఫోన్లు రెండు స్కూటర్లు ఒక ఆటో స్వాధీనం చేసుకొనగా వాళ్లని విచారించగా తమిళనాడుకు చెందిన ముగ్గురిలోకి ఒకరు పరారీలో ఉండగా ఆంధ్రప్రదేశ్ చెందిన ఐదుగురిని అదుపులను తీసుకొని ఒరిస్సా చెందిన వ్యక్తి పరారి లో ఉన్నారని ఎస్ఐ సాయిరాం పడాల్ తెలిపారు ఏడుగురిని రిమాండ్ కు తరలించామని పరారీలో ఉన్న ఇద్దరిని అతి త్వరలో పట్టుకుంటామని ఎస్సై సాయిరాం పడాల్ తెలిపారు ఈ కార్యక్రమంలో నైపుణ్యం కనబరిచిన ఎస్ఐ సాయిరాం పడాల్ ని స్టేషన్ సిబ్బందిని సిఐ లక్ష్మణరావు అభినందించారు.

# విజ్ఞాన్ దువ్వాడలో హ్యాక్‌మ్యాట్రిక్స్ 1.0 -- రెండు రోజుల హ్యాకథాన్



**కూర్మన్నపాలెం :పెన్ పవర్ , ఆగస్టు 14:**విజ్ఞాన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్ ఏఐ అండ్ డీఎస్ డిపార్ట్‌మెంట్, మ్యాట్రిక్స్ క్లబ్ మరియు ఐఈఈఈ సీఐఎస్ స్టూడెంట్ బ్రాంచ్ చాప్టర్ ఎస్‌బీసీ సంయుక్తంగా హ్యాక్‌మ్యాట్రిక్స్ 1.0 అనే రెండు రోజుల హ్యాకథాన్‌ను ఆగస్టు 13, 14 తేదీల్లో విజయవంతంగా నిర్వహించింది.

ఈ హ్యాకథాన్‌లో 107 బీ.టెక్ స్టూడెంట్ టీమ్స్ ఉత్సాహంగా పాలుగొన్నారు . రియల్ వరల్డ్ ఛాలెంజెస్‌కు ఇన్నోవేటివ్ టెక్నాలజీ-బేస్డ్ సొల్యూషన్స్‌ను డెవలప్ చేసేందుకు స్టూడెంట్స్‌కు ఈ హ్యాకథాన్ మంచి ప్లాట్‌ఫారమ్‌గా నిలిచింది. ఇన్నోవేషన్, కొలాబరేషన్, కోడింగ్ స్కిల్స్, ప్రాబ్లమ్ సాల్వింగ్ మరియు ఎమర్జింగ్ టెక్నాలజీస్‌ను ప్రాక్టికల్‌గా అప్లికేషన్ చేయడంపై ఈ కార్యక్రమం ప్రధానంగా ఉద్దేశ్యం అన్నారు . స్టూడెంట్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, రోబోటిక్స్ తదితర ఎమర్జింగ్ టెక్నాలజీ డొమైన్స్‌లో తమ టెక్నికల్ మరియు క్రియేటివ్ స్కిల్స్‌ను ప్రదర్శించారు. టీమ్స్‌గా కొలాబరేట్ చేస్తూ తమ ఐడియాస్‌ను ఇన్నోవేటివ్ సొల్యూషన్స్‌గా మార్చి, ప్రాక్టికల్ ప్రాబ్లమ్ సాల్వింగ్ సామర్థ్యాన్ని ప్రదర్శించారు.

హ్యాకథాన్ ముగింపు సందర్భంగా నిర్వహించిన ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ సెరిమనీలో విన్నర్స్, రన్నర్స్-అప్ మరియు ఔట్‌స్టాండింగ్ టీమ్స్‌కు ప్రైజెస్ మరియు స్పెషల్ రికగ్నిషన్స్ అందజేశారు. వారి ఇన్నోవేటివ్ సొల్యూషన్స్ మరియు అత్యుత్తమ పెర్ఫార్మెన్స్‌ను అభినందించారు.

ఈ కార్యక్రమాన్ని డా. పి. విశ్వేశ్వరరావు, అసోసియేట్ ప్రొఫెసర్, ఏఐడీఎస్, ఐఈఈఈ సీనియర్ మెంబర్ అండ్ అడ్వైజర్, ఐఈఈఈ సీఐఎస్ స్టూడెంట్ బ్రాంచ్ చాప్టర్, వీ.ఐ.ఐ.టీ, మరియు డా. జె. పీటర్ ప్రవీణ్, అసోసియేట్ ప్రొఫెసర్ అండ్ డిప్యూటీ హెచ్‌ఓడీ, ఏఐడీఎస్ కోఆర్డినేట్ చేశారు.

ఈ సందర్భంగా డా. జె. సుధాకర్, ప్రిన్సిపాల్; డా. వి. మధుసూదనరావు, రెక్టర్; మరియు డా. టి. వి. మధుసూదనరావు, హెచ్‌ఓడీ, ఏఐడీఎస్, హ్యాకథాన్‌ను సక్సెస్‌ఫుల్‌గా ఆర్గనైజ్ చేసిన ఏఐడీఎస్ డిపార్ట్‌మెంట్, మ్యాట్రిక్స్ క్లబ్, ఐఈఈఈ సీఐఎస్ ఎస్‌బీసీ, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్స్ మరియు స్టూడెంట్ పార్టిసిపెంట్స్‌ను అభినందించారు. స్టూడెంట్స్‌లో ఇన్నోవేషన్, కొలాబరేషన్ మరియు టెక్నాలజీ-డ్రివెన్ ప్రాబ్లమ్ సాల్వింగ్ కల్చర్‌ను పెంపొందించడంలో ఇటువంటి ప్రోగ్రామ్స్ ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని వారు పేర్కొన్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# వార్డు సమస్యలను పరిష్కరించడమే ప్రధాన లక్ష్యం - నల్లూరు



**గాజువాక :పెన్ పవర్ ,ఆగస్టు 14** మహా విశాఖ నగర పాలక సంస్థ 86వ వార్డు కొత్త రాసాలమ్మ కాలనీలోని కమ్యూనిటీ హాల్ అవసరాల నిమిత్తం నల్లూరు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు వస్తువులను కాలనీవాసులకు అందజేశారు. ఈ సందర్భంగా వార్డు అధ్యక్షుడు , నల్లూరు ఛారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి నల్లూరు సూర్యనారాయణ ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్‌కు ఒక ఆఫీస్ టేబుల్, కుర్చీలు, సీలింగ్ ఫ్యాన్, మరియు వాల్ క్లాక్‌లను బహుకరించారు. ఈ సందర్భంగా నల్లూరు సూర్యనారాయణ మాట్లాడుతూ

ఈ కమ్యూనిటీ హాల్ ప్రభుత్వ సహకారంతో నిర్మించబడినందున, ఇది కాలనీవాసులందరి ఉమ్మడి ఆస్తి అని, కాలనీలోని శుభ కార్యాలకు మరియు ఇతర అభివృద్ధి అవసరాలకు ఈ భవనాన్ని, సదుపాయాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. వార్డులో ఎలాంటి సమస్యలు ఉన్న తమ చారిటబుల్ ట్రస్టు ద్వారా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో వేగుంట శ్రీనివాసరావు, జగదీష్, రమేష్, సుబ్బయ్య, గోవిందు,నాగార్జున, రమణరావు, అప్పలస్వామి, సాయి, కన్నబాబు, అప్పలరాజు, నాయుడు, రామకృష్ణరాజులతో పాటు కాలనీవాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సస్పెక్ట్ షీట్‌దారులపై ముందస్తు చర్యలు- 9 మందికి బైండోవర్



**కూర్మన్నపాలెం :పెన్ పవర్ ,ఆగస్టు 14** నేరాల నియంత్రణ, ముఖ్యంగా ఆస్తి నేరాలను ముందుగానే అరికట్టే చర్యల్లో భాగంగా దువ్వాడ పోలీసులు సస్పెక్ట్ షీట్‌దారులు, పాత నేరస్తులపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా దువ్వాడ పోలీస్‌స్టేషన్ పరిధికి చెందిన 9 మంది సస్పెక్ట్ షీట్‌దారులను మండల మేజిస్ట్రేట్ ఎం.ఆర్.ఓ. కోర్టులో బైండోవర్ చేశారు.

పాత నేరస్తులు తిరిగి నేరాలకు పాల్పడకుండా ముందస్తు చర్యగా ఈ ప్రక్రియ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. నేరాలకు పాల్పడినా, ఇతరులను నేరాలకు ప్రోత్సహించినా సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

దువ్వాడ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జి.డి. బాబు, ఎస్ఐ సత్తిబాబు, ఏఎస్సై మధు, హెడ్ కానిస్టేబుల్ సురేష్ సస్పెక్ట్ షీట్‌దారులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఇకపై ఎలాంటి నేర కార్యకలాపాలకు పాల్పడకుండా పోలీసుల సూచనలు, బైండోవర్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.

బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించి తిరిగి నేరాలకు పాల్పడితే, బైండోవర్ షరతుల మేరకు రూ.2 లక్షల బాండ్‌కు సంబంధించిన చర్యలతో పాటు చట్టప్రకారం కఠిన చర్యలు, శిక్షలు ఎదుర్కోవాల్సి ఉంటుందని పోలీసులు హెచ్చరించారు దువ్వాడ పోలీస్‌స్టేషన్ పరిధిలో నేరాలను ముందుగానే అరికట్టేందుకు పాత నేరస్తులు, సస్పెక్ట్ షీట్‌దారుల కదలికలపై నిరంతర నిఘా కొనసాగుతుందని ఇన్‌స్పెక్టర్ జి.డి. బాబు తెలిపారు. ప్రజల భద్రతకు ఎలాంటి ముప్పు కలగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు.

# వంజరి గ్రామపంచాయతీలో ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం-ఎమ్మార్వో రాజ్ కుమార్




**జి.మాడుగుల పెన్ పవర్ ఆగస్ట్ (14)** ఈరోజు వంజరి గ్రామపంచాయతీలో మండల రెవెన్యూ అధికారి ఓటరు వెరిఫికేషన్ కార్యక్రమంలో ఎమ్మార్వో అధ్యక్షతన దాదాపుగా 212 ఓటర్లు పాల్గొనగా వారికి రి వెరిఫికేషన్ చేశారు అలాగే నోటీసులు వచ్చిన వారు మాకు ఓటు హక్కు పోతుందేమో నని భయాందోళన చెందటంతో ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని ఏ ఒక్కరి ఓటు తొలగించవద్దని గిరిజన ఐక్య వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపల్లి మత్స్యరాజు మండల అధ్యక్షులు కొంతలంగీ వెంకటరమణ. సాయి బి ఎల్ ఓ చిట్టిబాబు మరియు గ్రామ ప్రజలు అధికారులకు వినతి పత్రం రూపంలో కోరడం అయినది

# గంజాయి, చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలి

- ముంచంగిపుట్టు, నందిమెట్టలో సైబర్ క్రైమ్ మోసాలు, మహిళల భద్రత పై అవగాహన కార్యక్రమం.
- జి మాడుగుల సిఐ లక్ష్మణరావు, ఎస్సై పి నాని.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 14.**మండలంలో కరిముఖిపుట్టు పంచాయతీ నందిమెట్ట గ్రామంతో పాటు మండల కేంద్రంలోనూ ప్రజలకు మహిళ భద్రత, సైబర్ మోసాలు, పోక్సో చట్టాలపై జి మాడుగుల సిఐ లక్ష్మణరావు, ఎస్సై పి నాని ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం సీఐ లక్ష్మణరావు మాట్లాడుతూ.. మహిళలు, బాలికల భద్రత, బాల్య వివాహాల నిరోధం, గంజాయి వల్ల కలిగే తీవ్ర దుష్పరిణామాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. యువత వాహనాలు నడిపేటప్పుడు పాటించాల్సిన రహదారి భద్రతా నియమాలు మరియు ఆన్‌లైన్ సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. త్రాగి వాహనం నడిపిన, లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు యువత మహిళలు యువకులు పాల్గొన్నారు.

# ఇన్ సర్వీస్ టీచర్లకు 'టెట్' నిబంధన సరికాదు.




- ఉపాధ్యాయులపై కేంద్రం తీరు అభ్యంతరకరం.
- వైకాపా గిరిజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధాకర్.

**చింతపల్లి పెన్ పవర్ ఆగస్టు 14.**ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ అర్హత తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అత్యంత అభ్యంతరకరమని వైఎస్సార్‌సీపీ గిరిజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధాకర్ మండిపడ్డారు. ఈ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూడటం తగదని, తక్షణమే జోక్యం చేసుకుని ఉపాధ్యాయులకు అండగా నిలవాలని డిమాండ్ చేశారు. సమస్యలను సృష్టించడం, ఆ తర్వాత తామే పరిష్కరిస్తున్నట్లు బిల్డప్ ఇవ్వడం కూటమి ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని ఎద్దేవా చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఇన్నేళ్లుగా సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులు గతంలోనే తమ అర్హతలను నిరూపించుకున్నారన్న కనీస స్పృహ కేంద్రానికి లేదా అని ప్రశ్నించారు. 18 నెలల పాటు ఉపాధ్యాయ శిక్షణ పూర్తి చేసుకుని, ఏళ్ల తరబడి విధులను వారు విజయవంతంగా నిర్వహిస్తున్న విషయం కేంద్రానికి తెలియదా? ఇప్పుడు కొత్తగా టెట్ ఎలిజిబిలిటీ కావాలని అడగటం వారిని ఇబ్బంది పెట్టడమేనని పేర్కొన్నారు. ఆయా రాష్ట్రాల విద్యావిధానాలు, క్షేత్రస్థాయి పరిస్థితులపై ఇక్కడి మంత్రులకు పూర్తి అవగాహన ఉంటుందని, కానీ ఈ వ్యవహారంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఎందుకు కలగజేసుకోవడం లేదని ఆయన నిలదీశారు. రాష్ట్రంలో విద్యావిధానాల అమలు, ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని దుయ్యబట్టారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలను ఏనాడూ ఇబ్బంది పెట్టిన పరిస్థితి రాలేదన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక పరిస్థితులు ఎలా ఉన్నాయో, మేధావులైన ఉపాధ్యాయులకు, ఉద్యోగ సంఘాలకు ఇప్పటికైనా వాస్తవం అర్థం కావడం సంతోషకరమని ఆయన వ్యాఖ్యానించారు. ఉపాధ్యాయుల సమస్య పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని సుధాకర్ సూచించారు. రాష్ట్రంలో ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు విధుల్లో చేరిన విధానం, వారి అర్హతలు, పొందిన శిక్షణ తదితర వివరాలతో కూడిన ఒక సమగ్ర నివేదికను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కేంద్రానికి పంపాలని, ఈ విధంగా కేంద్రానికి వాస్తవ పరిస్థితులను వివరిస్తేనే ఉపాధ్యాయులకు న్యాయం జరిగే సూచనలు ఉంటాయని వెల్లడించారు.

# 80 వసంతాల వేళ, పచ్చదనానికి శ్రీకారం.



'ఒక విద్యార్థి--ఒక చెట్టు'..విద్యార్థులతో అటవీశాఖ 'ఏఎస్ఆర్ అరణ్య' హరిత కార్యక్రమం.

**చింతపల్లి పెన్ పవర్ఆగస్టు 14.**భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని అటవీ శాఖ ఆధ్వర్యంలో చింతపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 'నేను ఒక మొక్క' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతిష్టాత్మక 'ఏఎస్ఆర్ అరణ్య' ప్రాజెక్టులో భాగంగా.. విద్యార్థుల్లో పర్యావరణ స్పృహను పెంపొందించే దిశగా అధికారులు ఈ హరిత కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. డివిజనల్ అటవీ శాఖాధికారి వై.వి. నరసింహారావు ఆదేశాల మేరకు, చింతపల్లి రేంజ్ అధికారి బి. అప్పారావు పర్యవేక్షణలో ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. 'ఒక విద్యార్థి – ఒక చెట్టు' అనే స్ఫూర్తిదాయక నినాదంతో విద్యార్థులు బడి ఆవరణలో పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. భావితరాలకు పచ్చని వాతావరణాన్ని, స్వచ్ఛమైన గాలిని అందించాలన్న సదుద్దేశంతోనే స్వాతంత్ర్య దినోత్సవం నాడు ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టినట్లు అటవీ అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు గిడ్డి వరలక్ష్మి మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సంబరాల వేళ 'ఏఎస్ఆర్ అరణ్య' ద్వారా అటవీ విస్తీర్ణాన్ని పెంచేందుకు కృషి చేయడం హర్షణీయమన్నారు. నాటిన ప్రతి మొక్కనూ బాధ్యతగా సంరక్షించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందంతో పాటు అటవీ శాఖ సిబ్బంది కె. జ్యోతి, ఎం. సుమిత్రమ్మ, కె. దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 87వ వార్డులో ఘనంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం

ముఖ్య అతిధులుగా ఎంఎల్ ఏ పల్లా ,మాజీ మంత్రి కిడారి



**కూర్మన్నపాలెం :పెన్ పవర్ ,ఆగస్టు 14** జీవీఎంసీ 87వ వార్డు పరిధిలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం మాజీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాధం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు , శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు , మాజీ మంత్రి, నియోజకవర్గం పరిశీలకులు కిడారి శ్రావణ్ కుమార్ జాతీయ పతాకాన్ని పట్టుకొని పాఠశాల విద్యార్థులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహించారు . ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ స్వతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా జాతీయ పతాకాన్ని ప్రతి భారతీయ పౌరుడు తమ ఇంటి మీద ఎగరవేయాలని ప్రజల్లో దేశభక్తిని పెంచాలని జాతీయ జెండాపై గౌరవాన్ని పెంచడం ప్రధాన ఉద్దేశం అని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పరిశీలకులు కిడారి శ్రవణ్, నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రసాదుల శ్రీను, 79వ వార్డు మాజీ కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు 87వ వార్డు అధ్యక్షుడు విజయరామరాజు, సెక్రెటరీ బొట్టా ప్రకాష్, బిజెపి జిల్లా నాయకుడు లక్కరాజు సోమరాజు, క్లస్టర్ ఇంచార్జ్ సూరిశెట్టి పెంటారావు , బెల్లంకొండ రాజన్ రాజు, జనసేన వార్డు అధ్యక్షుడు సిరిసిపల్లి కనకరాజు,వార్రే రాంబాబు,కల్లేపల్లి శ్రీనివాస్ వర్మ, ప్రగడ దానయ్య, పావాడ వెంకటరమణమూర్తి, బిజెపి వార్డు అధ్యక్షులు అగ్గాల సురేష్, ద్రోణాద్రి అప్పలనాయుడు, డివి అప్పారావు, సిరిసిపల్లి బాబురావు, కాండ్రేగుల శ్రీనివాస్ నాయుడు,కణితి ఈశ్వరరావు,దాలయ్య, దేముడు,ఆనంద్ కుమార్, కడుపుట్ల శ్రీను, దుగ్గపు రాజేంద్రప్రసాద్ , బోండా పైడ్రాజు,డీవీ. సూరిబాబు,వై. భాస్కరరావు , గండేపల్లి రాము, బొడ్డా ప్రకాష్ , జాన్ రమేష్,ఆదినారాయణ, పోతుల కృష్ణ, నాగేశ్వరరావు, తిరుపతి రావు, అప్పలనాయుడు,మల్లా రాము, పొలారావు,దేమ్మలు సన్యాసిరావు,రుక్మిణి, గణేష్ నగర్ అసోసియేషన్ సభ్యులు, మహిళలు, వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాలుష్యకోరాల్లో సత్యవరం గ్రామ ప్రజలు.





**నామకర్ణంగా వ్యవహరిస్తున్న పంచాయతీ శాఖ అధికారులు..**

**పెనుమంట్ర పెన్ పవర్ ఆగస్టు 14:** పశ్చిమగోదావరి జిల్లా పెనుమంట్ర మండలం వెలగలేరు నుండి సత్యవరం గ్రామం కు వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఉన్న స్మశాన వాటిక లో వెలగలేరు చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్నటువంటి చెత్తను తీసుకుని వచ్చి వేయడం తో చెత్త కొండలను తలపిస్తుంది. ఇదే ప్రధాన మార్గం వైపున స్కూల్ విద్యార్థులు, కాలేజీ విద్యార్థులు నిత్యం అనేకమంది ప్రయాణిస్తూ ఉంటారు. దీనితో వివిధ గ్రామాల నుండి సేకరించినటువంటి చెత్త గాలికి ఎగిరి ప్రయాణికుల పై పడుతుంది. దీనితో ఆ చెత్తలు ఉన్నటువంటి బాక్టీరియా వాహన ప్రయాణికులకు సోకడంతో అనారోగ్యానికి గురవుతున్నారు. వివిధ గ్రామాల నుండి సేకరించినటువంటి చెత్త పదార్థాలును కుప్పలు కుప్పలుగా వెయ్యడంపై స్థానికులు ఉన్నతాధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న నామమాత్రంగా వ్యవహరిస్తున్నారు తప్ప శాశ్వత పరిష్కారం చూపడం లేదంటూ చెబుతున్నారు. ఈ మార్గాన నడిచే వెళ్లే ప్రజలకు వాహన ప్రయాణికులు చెత్త నుండి వచ్చే దుర్వాసనకు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి దీనికి శాశ్వత పరిష్కారం చూపాలంటూ. సత్యవరం గ్రామ ప్రజలు మరియు వాహన ప్రయాణికులు, ఉన్నతాధికాలని కోరుతున్నారు...

## స్వాతంత్ర దినోత్సవ పూర్తి.. నేటి తరానికి ఆదర్శం.





**తిరంగా ర్యాలీలో ఎమ్మెల్యే బొలిశెట్టి, బిజెపి నేతలు.**

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. ఆగస్టు 14.** దేశ స్వాతంత్రం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం తాడేపల్లిగూడెం పట్టణంలో బిజెపి కూటమి పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించిన తిరంగా యాత్ర ర్యాలీని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ భారతమాతకు పుష్పాంజలి ఘటించి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల దాస్యశృశీ ఖలాల నుంచి దేశాన్ని విముక్తి చేసేందుకు ఎందరో మహనీయులు త్యాగాలు చేశారని ఆయన నివాళులర్పించారు. స్వాతంత్ర ఉద్యమంలో తాడేపల్లిగూడెం పట్టణానికి చెందిన దంపతులు స్వాతంత్రోద్యమంలో ఎంతో సాహసమైన పాత్ర వహించారన్నారు. వీరితోపాటు గూడెం పట్టణానికి చెందిన పలువురు ఈ ఉద్యమంలో పాల్గొన్నారు. స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్న పట్టణానికి చెందిన మహనీయులు అసలు కృష్ణమూర్తి ఆంజనేయలక్ష్మి, విగ్రహాలతో పాటు కన్నెగంటి హనుమంతు, అల్లూరి సీతారామరాజు అంటే అనేకమంది విగ్రహాలను ఇక్కడ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని నేటితరం ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం ప్రగతిఫదంలో పయనిస్తుందన్నారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి భోగిరెడ్డి ఆదిలక్ష్మి మాట్లాడుతూ స్వాతంత్రం ఉద్యమశీ తొలి దశలో కలకత్తా నగరశీ బిపిన్ చంద్రపాల్ ప్రజలందరినీ ఏకతాటిపైకి తెచ్చి స్వాతంత్రోద్యమ యజమాని మరింత వేగవంతం చేసేందుకు ప్రజలు గంగా నదిలో మునక వేసి వందేమాతరం అని నినదించాలని ఇచ్చిన పిలుపుమేరకు వందేమాతరం నినాదంతో కలకత్తా నగరం మారుమోగిందన్నారు. ఇది దేశవ్యాప్తంగా స్వాతంత్రోద్యమానికి స్ఫూర్తినిచ్చింది అన్నారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు అటు స్వాతంత్ర ఉద్యమంలోనూ స్వాతంత్ర అనంతరం నేటి వరకు వందేమాతర గీతం ఒక దివ్య మంత్రంగా స్ఫూర్తిదాయకమైందన్నారు. బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి ఈతకోట తాతాజీ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం త్యాగాలు చేసిన మహనీయుల స్ఫూర్తితో కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం 12 ఏళ్లుగా దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తుందన్నారు. అట్టడుగున ఉన్న భారతగా ఆర్థిక స్థాయిని నేడు ప్రపంచంలో మూడో స్థానానికి తీసుకువెళ్లిన ఘనత నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని అన్నారు. మహనీయుల స్ఫూర్తితో నేటితరం ముందుకు సాగాలని కోరారు. బిజెపి నర్సాపురం పార్లమెంటరీ మీడియా ఇన్చార్జి నరిసే సోమేశ్వరరావు మాట్లాడితూ దేశ స్వాతంత్రం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగం ఫలితంగా నేడు భారతదేశశీ ప్రగతి పదంలో నడుస్తోందన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం దేశాన్ని అన్ని రంగాలలోనూ ఎంతో అభివృద్ధి చేస్తుందన్నారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వం దేశ స్వాతంత్రం కోసం త్యాగాలు చేసిన మహనీయులను విలన్గా చిత్రీకరించే విధంగా పాఠ్యాంశాలు రూపొందించారని ధ్వజమెత్తారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత దేశం కోసం త్యాగాలు చేసిన మహనీయుల చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చి నేటి తరానికి భావితరాలకు వాటిని అందిస్తున్నారని పేర్కొన్నారు. బిజెపి పట్టణం అధ్యక్షులు దువ్వా శ్రీను మాట్లాడుతూ స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని విద్యార్థులు యువత ప్రజల్లో నింపేందుకు ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపుమేరకు పట్టణంలో తెలంగాణ నిర్వహించడం హర్షణీయమన్నారు. అభివృద్ధి సంక్షేమం కోసం విశేష కృషి చేస్తున్నావిన్నారు. జనసేన పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశీ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం సుదీర్ఘకాలం ఎందరో మహనీయులు త్యాగాలు చేసి స్వాతంత్రం సాధించారన్నారు. నేడు నరేంద్ర మోడీ నాయకత్వంలోని డబుల్ ఇంజన్ సర్కార్ దేశాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తోందన్నారు. అభివృద్ధి, ప్రజా సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ కు విశేషకృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమం లోబిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోట రాంబాబు, నవీన్, పెదపోలు వీర రాఘవులు, తెలుగు దేశం నాయకులు మైలవరపు రాజేంద్ర ప్రసాద్, మద్దిపాటి ధర్మేంద్ర, బిజెపి రాష్ట్ర గారి వర్గ సభ్యులు కోట రాంబాబు, పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు ముప్పిడి సురేష్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యులు అడపా రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి చిట్యాల రాంబాబు, పడాల కావ్యరెడ్డి, కార్యదర్శి కసిరెడ్డి నాగదుర్గ, కిసాన్ మోర్చా చెరుకూరి గంగాధర్, ఓ బిసి మోర్చా రాష్టకార్యవర్గ సభ్యులు మారిశెట్టి నరసింహ మూర్తి, మహిళా మోర్చా అధ్యక్షురాలు గోకా మహాలక్ష్మి, ప్రధాన కార్యదర్శి సన్నిధి లక్ష్మి దుర్గ, తుట్టగుంట కృష్ణ కుమారి, కూటమి పార్టీలు నాయకులు, శశి ఇంజినీరింగ్ కళాశాల, వాసవి ఇంజినీరింగ్ కళాశాల, జి ఎం ఆర్, శ్యామల జూనియర్ కళాశాల ల విద్యార్థులు భారీ ఎత్తున మువ్వన్నెల జండాలు చేతబూని వందేమాతరం నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. ఛత్రపతి శివాజీ సెంటర్ నుంచి శ్రీకృష్ణ దేవరాయలు విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది

## మొక్కలు నాటిన జనసేన నాయకులు



**జీలుగుమిల్లి, పెన్ పవర్ ,ఆగస్టు 14;** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించా లని జనసేన నాయకులు మద్దాల రమేష్ ,దేవుడు శ్రీను అన్నారు .శుక్రవారం వంకావారిగూడెం డంపింగ్ యార్డ్ వద్ద మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు అధికారులు ఈ కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయాలలో మొక్కలు నాటి వాటి పెరుగుదలకు తోడ్పడాలని సూచించారు. విద్యార్థులకు చిన్ననాటి నుండే మొక్కలు పెంపకం పై అవగాహన పెంచాలని వారు అన్నారు. అదేవిధంగా గ్రామంలో మొక్కలు ను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కొర్లపాటి సునీల్, ఉండవల్లి నరేష్, మద్దాల నారాయణ ,అవా డు శ్రీను, పంచాయతీ కార్యదర్శి ఏ ప్రవీణ్, మహిళా పోలీసు లలిత రాణి, హార్టికల్చర్ ఉషారాణి, డిజిటల్ అసిస్టెంట్ లలిత, వెటర్నరీ అసిస్టెంట్ నాగరాజు, ఏఎన్ఎం నాగరత్నం ,వెల్ఫేర్ అసిస్టెంట్ రేవతి కుమారి, గ్రామస్తులు మడకం అరుణకుమారి, సోడం రవి, మడకం రాజులు ,సరిపల్లి అప్పారావు, గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆ 10 గ్రామాలకు భూమి ప్యాకేజీ ఏది?



- ఇవ్వకుంటే ఐటీడీఏ ముట్టడి తప్పదు సిపిఎం
- కూనవరం 10 గ్రామాల నిర్వాసితులకు అన్యాయం
- భూమి ప్యాకేజీ,ఆర్ అండ్ ఆర్ వెంటనే ఇవ్వాలి
- 41.5 కాంటూర్ పేరుతో మోసం ఆపాలి

**కూనవరం,పెన్ పవర్, ఆగస్టు14.** పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులైన కూనవరం మండలంలోని 10 గ్రామాలకు ఇప్పటివరకు భూమి ప్యాకేజీ,ఆర్ అండ్ ఆర్ సౌకర్యాలు కల్పించకుండా రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేస్తోందని ఆదివాసి గిరిజన సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సిపిఎం కార్యాలయం నందు మడకం నాగమణి అధ్యక్షత గురువారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాయం సత్యనారాయణ మాట్లాడుతూ ఒకవైపు పుష్కరాల నాటికి ప్రాజెక్టు పూర్తి చేస్తామని ప్రభుత్వం ప్రకటనలు చేస్తోందని, మరోవైపు భూములు కోల్పోతున్న గిరిజనులకు న్యాయం చేయడంలో మాత్రం విఫలమవుతోందని విమర్శించారు. అయ్యవారిగూడెం, వెంకన్నగ గూడెం, చిన్నారుకూరు, రేపాక, భగవాన్‌పురం, కూటూరు, అభిచర్ల, లింగాపురం, రేగులపాడు, కోడేరు గ్రామాలకు ఇప్పటికీ ప్యాకేజీ ఇవ్వలేదని తెలిపారు. 41.5 కాంటూర్ పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని, దీన్ని వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా 10 గ్రామాలకు భూమి ప్యాకేజీతో పాటు ఆర్ అండ్ ఆర్ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని, లేకుంటే ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఐటీడీఏ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ వచ్చే వరకు వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు.

ప్రాజెక్టు పూర్తి చేయడం ఎంత ముఖ్యమో, ప్రాజెక్టు కోసం భూములు కోల్పోతున్న ఆదివాసులకు న్యాయం చేయడం అంతే ముఖ్య మని ప్రభుత్వాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు తెల్లం తమ్మయ్య, మండల కార్యదర్శి బాబు బొర్రయ్య, మేకల నాగేశ్వరరావు, బొగ్గ సుబ్బయ్య, సోడి శంకర్, ధర్మల అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేసిన ప్రభుత్వ విప్.

**షైక్ అజీజ్ భాషాకు రూ.62,734 చెక్కు అందజేసిన కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి**




**గుమ్మలక్ష్మీపురం ఆగస్టు 14 పెన్ పవర్.** మండల కేంద్రంలో గల కురుపాం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నాడు ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్)చెక్కును కురుపాం ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అందజేశారు. కురుపాం గ్రామానికి చెందిన షైక్ అజీజ్ భాషాకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 62,734 విలువైన చెక్కును ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించినందుకు షైక్ అజీజ్ భాషా ఎమ్మెల్యే కి రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కురుపాం ఏఎంసి చైర్ పర్సన్ కడ్రక కళావతి,రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్,గుమ్మలక్ష్మీపురం మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్,సుబ్బలక్ష్మి,చిన్న కూటమి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మారిన రహదారి.

- కుంగిన రహదారితో భయాందోళనకు గురవుతున్న వాహనదారులు.



**కురుపాం ఆగస్టు 14 పెన్ పవర్.** మండలంలోని మూలిగూడ జంక్షన్ మాలతమ్మ గుడి మధ్య రహదారి కుంగిపోయి ప్రమాదకరంగా మారిందని స్థానికులు తెలిపారు. రహదారి ప్రమాద స్థితిలో ఉండడంతో స్థానికులు వాహనాలు నడిపేందుకు భయాందోళన చెందుతున్నారు ఈ రహదారిలో నిత్యం ఒడిశా ఆంధ్రకు వెళ్లే వాహనాలు రద్దీగా ఉండడంతో ఏ సమయంలోనైనా ప్రమాదం జరగవచ్చునని స్థానికులు అన్నారు. అదుపుతప్పి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రహదారి పూర్తిగా దెబ్బతిందని ప్రమాదాలు చోటుచేసుకోకముందే సంబంధిత అధికారులు స్పందించి కుంగిన ప్రాంతాన్ని మరమ్మతులు చేసి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సమీప గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## కొరియన్ కనకరాజు సక్సెస్ మీట్‌లో ఎమ్మెల్యే పంచకర్ల



**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ విశాఖపట్నం, ఆగస్టు 14:** మెగా హీరో వరుణ్ తేజ్ నటించిన కొరియన్ కనకరాజు చిత్రం విజయోత్సవ వేడుకలు శుక్రవారం సాయంత్రం విశాఖపట్నంలోని గురజాడ కళాక్షేత్రంలో ఉత్సాహంగా జరిగాయి. ఈ సక్సెస్ మీట్‌కు జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు, పెందుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు హాజరై చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు.

మేర్లపాక గాంధీ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ ఇండో–కొరియన్ హారర్ కామెడీ ఎంటర్‌టైనర్‌లో వరుణ్ తేజ్, రితికా నాయక్, సత్య, సునీల్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఆగస్టు 7న విడుదలైన ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా నిర్మించగా, తమన్ సంగీతం అందించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ మెగా హీరో సినిమా విడుదలైతే తెలుగు ప్రేక్షకులకు పండుగ వాతావరణం నెలకొంటుందని అన్నారు. కొరియన్ కనకరాజు విజయవంతం కావడం పట్ల మెగా అభిమానులు రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు చేసుకుంటున్నారని తెలిపారు. ఈ సినిమా వరుణ్ తేజ్‌కు మంచి పేరు తీసుకొచ్చిందని, ఆయన మరిన్ని విజయాలు సాధించి సినీ రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## వాసవి మాత ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా మణిద్వీప పారాయణా పూజ లు

**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. ఆగస్టు 14:** సృష్టి స్థితి లయ కారకులైన త్రిమూర్తులలో స్థితికారుడు దుష్ట శిక్షకుడు శిష్ట రక్షకుడు అయిన శ్రీ మహావిష్ణువుకు ఆయన దేవేరి అయిన శ్రీ మహాలక్ష్మికి అత్యంత ప్రీతికరమైన శ్రావణమాసం మహిళలకు అత్యంత ముఖ్యమైనది మహిళలు పాటించే వ్రతాలలో అధికంగా ఈ మాసంలోనే ఉండటం వల్ల వ్రతాల మాసం అని సౌభాగ్యాన్ని ప్రసాదించే మాసమని అందువలన ఈ మాసంలో వచ్చే మొదటి శుక్రవారం నాడు అనగా మహిళలందరికీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి పంచాయతనక్షేత్రంలో సకల సౌభాగ్యాన్ని ఇచ్చే మణిద్వీప వర్ణన పూజ 108 మహిళలు చే అత్యంత వైభవంగా చేయించడం జరిగినది. కమిటీ వారు తొమ్మిది రకాల ప్రసాదాలను ఏర్పాటు చేయడం జరిగింది . ముత్తైదువులందరూ తొమ్మిది రకాల పుష్పాలు ను తీసుకుని వచ్చి తొమ్మిది సార్లు పారాయణం చేయడం జరిగింది. ఆలయ అర్చకులు ఆదిత్య శర్మగారు పరివేక్షణలో ఈ పూజలు చేయించడం జరిగింది. ఈ పూజ చేసుకోవడం వల్ల దారిద్రాన్ని తొలగించి అష్టఐశ్వర్యాలు సిద్ధిస్తాయని మనసు ప్రశాంతంగా ఉంటుందని గృహ నిర్మాణం చేయాలనుకునే వారి కోరిక నెరవేరుతుందని ముల్లోకాలకి జగన్మాత అయిన ఆ జగన్మాత కొలువైన ద్వీపం మణిద్వీపం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొల్లేపర రాము, నున్న బాలత్రిపుర సుందరరావు ట్రెజరర్ బోగవల్లి రమేష్, ఆలయ సెక్రెటరీలు ఆలపాటి సత్యనారాయణ, ఆలపాటి కృష్ణకుమార్ వైస్ ప్రెసిడెంట్ కొండూరి రాము కార్యవర్గ సభ్యులు పి. అప్పారావు, ముత్త నాగేశ్వరరావు, వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ కె. సునీత, ట్రెజరర్ బి. శ్యామల, పాస్ట్ ప్రెసిడెంట్ నున్న శ్రీ నాగలక్ష్మి సభ్యులు మద్దుల కుమారి, పి. సుధారాణి మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. పూజలో కూర్చున్న భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేయడం జరిగింది.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com